నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 16, సెప్టెంబర్ 2023 16 పేజీలు






## వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలి

8లో

# పోస్టింగ్‌కు అడ్డదారులు

- కమిటీ విచారణలో అనర్హుల గుర్తింపు
- తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ల నిర్ధారణ
- జబ్బు లేని వారు ఉన్నట్లు సర్టిఫికెట్ల సృష్టి




ప్రభాతవార్త, సూర్యాపేట

నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యావంతులుగా తయారు చేయడంలో వారు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిది. వివిధ రంగాలలో విద్యార్థులు రాణిస్తున్నారంటే వెనుక ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది. రోజు రోజుకు విద్య ప్రాధాన్యత పెరుగుతుండడంతో ఉపాధ్యాయ వృత్తికి ప్రాధాన్యతతో పాటు విలువలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు బదిలీల్లో తప్పుడు మార్గాలు అనుసరించడంతో విమర్శలు వస్తున్నాయి. కోరుకున్న చోట పోస్టింగ్‌కై తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లతో ధరఖాస్తులు చేసుకోవడం ఉపాధ్యాయుల్లో చర్చనీయాంశమైంది.

2లో...

# మునుగోడు ఘోషిస్తోంది..




- నిద్రమబ్బు వీడకపోతే మునుగోడు అంతమే
- ఉప ఎన్నిక హామీలు మునుగోడుకు లేకపాయే

**మునుగోడు, ప్రభాతవార్త :** నాలుగు కోట్ల జనం పలికే పదం జై తెలంగాణ.. జైజై తెలంగాణ అట్లాంటి నినాదం మునుగోడు గడ్డపై నల్లగొండ జిల్లాలో పుట్టింది. ఉద్యమాల ఊపిరిలో ఆవేశపు అంచులలో అణచబడిన పోరాటంలో గళమెత్తిన గొంతులతో గర్జించే సింహాలై సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నేడు మునుగోడు అంత రించిపోతుంది. చీకటిలో వెలుగులు నింపే కొవ్వొత్తిలా రోజు రోజుకు మునుగోడు పేరు ఆవిరిలా కరిగి అంతా శూన్యం అయిపోతుంది. మునుగోడు పేరుకు మాత్రమే నియోజకవర్గ కేంద్రం. ఒక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం తప్ప.. స్థాయికి తగ్గట్టుగా చెప్పుకునే గొప్ప అర్హత ఏమీ లేదు. గత ప్రభుత్వాలు మునుగోడును చిన్న చూపు చూసి మునుగోడులోని ప్రభుత్వ కార్యాలయాలు చండూరు మండలకేంద్రానికి తీసుకు వెళ్లారు.

వివరాలు: 2లో




## కిషన్‌రెడ్డి పరకాల బైక్ ర్యాలీకి భువనగిరిలో ఘనస్వాగతం



16లో...

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- ❑ కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి
- ❑ హుజూర్‌నగర్ నుండే పోటీ చేస్తా
- ❑ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

16లో...

# పోస్టింగ్‌కు అడ్డదారులు

మొదటి పేజీ తరువాయి

తప్పుడు సర్టిఫికెట్లతో బదిలీలకు ధరఖాస్తులు చేసుకున్నట్లు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఫిర్యాధు చేయడంతో తీగ లాగితే డొ ంక కదిలిన చందంగా తప్పుడు సర్టిఫికెట్ల తతంగం బహిర్గతమైంది. అడ్డదారిలో పోస్టింగ్ పొందాలని పలువురు ఉపాధ్యాయులు చేసిన ప్రయత్నాలను పూలు ఉపాధ్యాయ సంఘ నాయకులు వ్యతిరేకించడంతో పాటు తిప్పి కొట్టగలిగారు. ఈ నేపధ్యంలో బదిలీలు పారదర్శకంగా జరుగాలనే ఉద్దేశ్యంతో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ స్పందించి తప్పుడు సర్టిఫికెట్ల నిగ్గు తేల్చాలని విచారణకు ఆదేశించి త్రిమెన్ కమిటీని నియమించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఫిర్యాధు మేరకు కలెక్టర్ స్పందించడంతో సమస్య కొలిక్కి వచ్చింది. ఈ కమిటీలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్), జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సభ్యులుగా ఉండేలా కమిటీ వేసి విచారణ జరిపించారు. సదరు కమిటీ సభ్యులు రెండు రోజులు క్షుణ్ణంగా ఉపాధ్యాయుల బదిలీల ధరఖాస్తులు, మెడికల్ సర్టిఫికెట్లను పరిశీలించారు. కొందరు ఉపాధ్యాయులు తప్పుడు సర్టిఫికెట్లు అందజేసినట్లు విచారణలో తేలింది. సూర్యాపేట జిల్లాలో 197 మంది ఉపాధ్యాయుల ధరఖాస్తులను పరిశీలించగా అందులో 41 మంది ఉపాధ్యాయులు అనర్హులుగా గుర్తించారు. వారు ధరఖాస్తులకు జత చేసిన దృవపత్రాలకు సరైన ఆధారాలు లేకపోవడంతో విచారణ కమిటీ సభ్యులు అనర్హులుగా గుర్తించారు. తప్పుడు మెడికల్ సర్టిఫికెట్స్ తో ధరఖాస్తులు చేసిన వారికి మాత్రం బదిలీల నియమ నిబంధనల ప్రకారం మార్కులు ఇవ్వరు. ఒరిజినల్ మెడికల్ సర్టిఫికెట్స్ అందజేసిన ఉపాధ్యాయులకు మాత్రం బదిలీల్లో ప్రధమ ప్రాధాన్యత కల్పించనున్నారు. కొందరు ఉపాధ్యాయులు ఎలాంటి జబ్బులు లేకపోయినప్పటికీ తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లను సృష్టించారు. వివిధ జబ్బులు ఉన్న వారు మెడికల్ సర్టిఫికెట్లు ధరఖాస్తులకు జత చేయాలని నియమ నిబంధనల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో జబ్బులు ఉన్న వారు లేని వారు సైతం మెడికల్ సర్టిఫికెట్లు అందజేయడంతో సమస్య ఉత్పన్నమైంది. తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ల వ్యవహారం ఆ నోట ఈ నోట పడి జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ కమిటీని నియమించారు. దీంతో కమిటీ సభ్యులు తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ల వ్యవహారం నిగ్గు తేల్చారు. క్యాన్సర్, న్యూరో సర్జరీ, ఓపెన్ హార్ట్ సర్జరీ, కాలేయం, బోన్స్ టిబి, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు, మానసిక లోపం, డయాలసిస్, ల్యుకేమియా, అంగ వైకల్యం, దృష్టి లోపం తలసేమియా, కండరాల బలహీనత తదితర వ్యాధులు ఉన్న ఉపాధ్యాయులు మెడికల్ సర్టిఫికెట్‌లతో ధరఖాస్తులు చేసుకుంటే బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు. మెడికల్ బోర్డు జారీ చేసిన సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉంటుంది. అలా కాకుండా జబ్బులు లేని వారు సైతం తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లను అందజేయడంతో విచారణ జరపక తప్పలేదు. ప్రభుత ్వం ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించగా ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించారు. ఆ తరువాత ఆన్‌లైన్ ధరఖాస్తు ప్రతులను ఉపాధ్యాయులు జిలాల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేశారు. నాటి నుండి ధరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. ఈ క్రమంలోనే విషయం బయటకు పొక్కడంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులే తప్పుడు సర్టిఫికెట్ల వ్యవహారంపై విచారణ జరపాలని ఫిర్యాధు చేయగా సమస్య కొలిక్కి వచ్చింది. ఏది ఏమైనప్పటికీ గత ఐదు, ఆరు సంవత ్సరాల తరువాత ప్రభుత్వం బదిలీలు చేపడుతుండడంతో ఉపాధ్యాయులు అనుకున్న స్థానాలకు వెళ్లేందుకు తప్పుడు వ్యవహారాలకు పాల్పడాల్సి న పరిస్థితి నెలకొంది. చిలికి చిలికి గాలివాన అయినట్లు తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ల వ్యవహారం పెద్దది కావడంతో అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అనర్హులను గుర్తించి అర్హులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

# మునుగోడు ఘోషిస్తోంది

మొదటి పేజీ తరువాయి

నేటి తెలంగాణలో మునుగో డు మండలకేంద్రం అన్ని విధాలుగా సంక్షేమాలతో అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆశలు నిరాశలుగా మారుతున్నాయని మండల ప్రజలు మనోవేదన చెందుతు న్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్ మునుగోడు, చండూరు మండల కేంద్రాలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఎన్నో హామీలను నెరవేర్చారు. మండలకేంద్రంలోని సోలిపురం గ్రామానికి బ్రిడ్జి తప్ప మరో హామీ ఇవ్వలేదు. నేటికి ఆహామీ తీర్చలేదని గ్రామస్థులు మధనపడు తున్నారు. మునుగోడు నియోజక వర్గకేం ద్రంలో ఎమ్మెల్యే నామినేషన్ వేయడానికి ఎంఆర్వోకా ర్యాలయం, పోలీస్ సరి ్కల్ కార్యాలయం, ఎస్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీ ఏమీ లేవు. మండల ప్రజల ఆరోగ ్య విషయమై వంద పడకల ఆస్పత్రి కూడా లేదు. అన్ని కార్యాలయాలు ఇతర మండలాల్లో ఏర్పాటు చేస్తుంటే మునుగోడు గుండె పగిలి పోతు ంది.... అందుకే ఆనాటి తెలంగాణ ఉద్యమ నాయకుడా మేలుకో.. మునుగోడు ఘోషిస్తుంది. పౌరుషంతో పోరాడి తెచ్చిన తెలంగాణలో మునుగోడు గడ్డ పై వీరుడవై ధీరుడవై అగ్ని భానుడవై ఉద్యమమే ఊపిరిగా మునుగోడు రెవిన్యూ డివిజన్‌తోపాటు 30 పడకల ఆస్పత్రి కొరకు మండలంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు నిద్రమబ్బు వీడి ఏకమై అన్యాయాన్ని ఎదిరిస్తూ వడి వడిగా అడుగులువేసి అంతరించిపోతున్న మునుగోడుకు ఊపిరిని అందించాలని మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘాలు, రాజకీయ నాయకులను వేడుకుంటున్నారు. ఇప్పటికైనా మునుగోడు మండలకేంద్రాన్ని గుర్తించాలని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలను మండల ప్రజల కలలను సాకారం చేయాలని వేడుకుంటున్నారు.

# అభాగ్యులకు అండగా సిఎం సహాయనిధి

ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని బొల్లేపల్లికి చెందిన పి.తిరుమలయ ్యకు మంజూరైన రూ.2.5లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని, సిఎం సహాయనిధి పేదలకు వెలుగులు నింపుతుందని, ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్భాందవునిగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కర్నాటి వర్థంతి వేడుకలు



కట్టంగూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని అయిటిపాములకు చెందిన మాజీ సర్పంచి, రాష్ట్రపతి అవార్డుగ్రహీత కర్నాటి రంగయ్య 3వ వర్థంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయిటిపాములలోని ఉన్నతపాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం ఎర్ర శంకరయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు కర్నాటి రంగయ్య గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని, సాగునీటి కోసం, విద్యుత్ కోసం, వాణిజ్య బ్యాంక్ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో కర్నాటి కమలమ్మ, డాక్టర్ కర్నాటి ఉమామహేశ్వరి, కర్నాటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఓటును నమోదు చేయించుకోవాలి



రామన్నపేట, సెప్టెంబరు15 ప్రభాతవార్త

పద్దెనిమిదేండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా పేరును నమోదు చేయించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన (సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో నిజమైన గౌరవం ఓటర్లలో వస్తున్న చైతన్యమేనని, ఎన్నికల్లో ప్రతీ ఓటు ముఖ్యమైందని, రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటును రాబోయే ఎన్నికల్లో సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డా,,యాదగిరి, సమన్వయ కర్త, పూర్వ ప్రధానచార్యులు డా,,బెల్లి యాదయ్య, సీనియర్ అద్యాపకులు ఇందిర, శ్రీకాంత్, డా,,రమాదేవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు గడువును పొడిగించాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తు గడువును ఈనెలాఖరు వరకు పొడిగించాలని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చిట్యాల మండల కార్యదర్శి పల్లపు ప్రశాంత్,యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి మేడి హరికృష్ణ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు చదువు, ఇతర అవసరాల నిమిత్తం ప్రతినెలా రూ.4వేలు ఆర్థికసాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈపథకాన్ని అమలుచేయడం హర్షణీయమన్నారు. ఈపథకం లబ్ధి పొందాలంటే దాదాపు పది రకాల పత్రాలను దరఖాస్తుకు జతచేయాల్సి ఉంటుందన్నారు. రెవెన్యూ అధికారులు కూడా దరఖాస్తుదారులకు సకాలంలో సంబంధిత పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈపథకం ద్వారా ఎక్కువ మందికి లబ్ది చేకూరాలంటే దరఖాస్తు గడువును ఈనెలాఖరు వరకు పెంచాల్సి న అవసరం ఉందని వారు పేర్కొన్నారు.



# వైద్య విద్యలో నవశకానికి నాంది పలికిన సీఎం కేసీఆర్

-వర్చువల్ విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం చేసిన సీఎం, పాల్గొన్న మంత్రి పువ్వాడ

-విద్యార్థులకు శుభాకాంక్షలు, కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేసి వైద్య విద్యలో సీఎం కేసీఆర్ నవశకానికి నాంది పలికారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఒకేరోజు 9 ప్రభుత్వ నూతన మెడికల్ కళాశాలలో తరగుతులు ప్రారంభించి కేసీఆర్ తన మార్కును చూపించారన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నిర్మల్, రాజన్న సరిసిల్ల, వికారాబాద్, జనగామ, కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ కళాశాలలో తరగతులను సీఎం కేసీఆర్ వర్చువల్ విధానంలో ప్రారంభించి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో జిల్లాలో కలిగే ప్రయోజనాలను, మెడికల్ కళాశాలలకు అనుబంధంగా ఉండే హాస్పటల్‌ల్లో అందే వైద్య సేవలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాలు నిర్మాణం కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.166 కోట్లు మంజూరు చేసిందని వివరించారు.

## నాడు ఉపాధి చూపింది మేమే... నేడు పరిష్కరించపోయేది మేమే

**కుందూరు జైవీర్‌రెడ్డి**

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 15:*



48 సంవత్సరాల క్రితం అంగన్‌వాడీ వ్యవస్థను స్థాపించి అంగన్‌వాడీలకు ఉపాధి చూపిం చింది కాంగ్రెస్ పార్టీ అని నేడు అంగన్ వాడీ టీచర్లు, అయాలు ఎదుర్కొంటున్న కనీస వేతనం 26వేలు అమలు చేసేది రానున్న కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు కుందూరు జైవీర్‌రెడ్డి , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డిలు అన్నారు. టీచర్లు, అయాలు న్యాయమైన సమస్యలపై చేస్తున్న నిరవధిక సమ్మె ఐదవ రోజు శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో పోరాటాలు చేస్తున్న కార్మికులను అనగ దొక్కేందుకు కేసీఆర్ ప్రభుత్వం అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని నాడు పోరాటాలతో సాధించుకున్న విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. శాంతియుతంగా టీచర్లు, అయాలు సమ్మె చేస్తుంటే దౌర్జన్యంగా విధ్వంసం సృష్టిస్తూ సెంటర్లపై దాడి చేసి తాళాలు పగలగొట్టడాన్ని తప్పు పట్టారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అంగన్‌వాడీ టీచర్ అయాల సమస్యలు కేంద్ర, రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మద్దతు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, వెంపటి శ్రీను, సంజీవ రెడ్డి, చిన్ననారాయణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, పొదిల వెంకన్న, అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, యాదమ్మ, సుగుణమ్మ, ప్రసన్నలక్ష్మి, ఎల్లమ్మ, వసుందర, ఫర్విన్, విజయ, శారద, వెంకటమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎంపిక

*చిట్యాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన స్వామి వివేకానంద యూత్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారకు. గౌరవ సలహాదారులుగా నోముల స్వామి, కుక్కల ముత్తయ్య, గౌరవ అధ్యక్షులుగా కూరెళ్ల లింగస్వామి, అధ్యక్షులుగా పాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా సుంచు రవి, పోకల అశోక్, ప్రధాన కార్యదర్శిగా జిట్టా కృష్ణ, బూడిద ప్రశాంత్, కోశాధికారిగా కూరెళ్ల రవి, ప్రచార కార్యదర్శిగా జిట్టా నరేష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరికః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 15:*

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన పలువురు గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దళిత బంధు జిల్లా డైరెక్టర్ ముడవు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ధనావత్ రవి, సింగిల్ విండో డైరెక్టర్ ధనావత్ సైదానాయక్, బాలునాయక్, కళ్యాణ్, ధనావత్ బాలునాయక్, ధనావత్ లాలు, ఇస్లం సైదులు, ధనావత్ తులసీరాం తదితరులు పాల్గొన్నారు.



## కిట్స్‌లో ఘనంగా ఇంజనీరింగ్ డే వేడుకలు

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఎస్ఎన్ఎల్ కోదాడ సబ్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆద ర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ప్రధాన మైన దన్నారు. విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో, సరికొత్త ఆలోచనలతో ఇంజ నీరింగ్ విద్య అభ్యసించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ మాట్లా డుతూ ఇంజనీర్ లేనిదే దేశానికి అభివృద్ధికి లేదని, తన మేధాశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలితాలను అందించే ఘనత ఇంజనీర్లదేనన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ టెలికాం ఆఫీసర్ బాబూరావు, ఎ. కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ సైకిల్ యాత్ర ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 15:*

అక్టోబర్ 7వ తేదీన హాలియాలో నిర్వహించే బహుజన సింహగర్జన సభ విజయవంతం కోసం బహుజన సైకిల్ యాత్రలో భాగంగా శుక్రవారం మొదటి రోజు బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు కోడి భీంప్రసాద్ సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఈరోజు ప్రారంభమైన సైకిల్ యాత్ర అనుముల మండలంలోని ప్రతి గ్రామానికి చేరుకొని గ్రామాలలో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలను ఓటు చైతన్య వంతుల్ని చేస్తామన్నారు. ఈసైకిల్ యాత్ర అనుముల నుంచి బయలుదేరి తిమ్మాపురం మీదుగా యాచారం, రాత్రికి అన్నారం చేరుకుంటుందని తెలియ జేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో బీఎస్‌పీని అదరించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్‌పీ నియోజకవర్గ ఉపాధ్యాక్షులు బత్తుల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, బైరాగి విజ, మధు, కుక్కమూడి ముత్యాలు, రమేస్, అదిమళ్ల సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 15:*



ఈనెల 16వ తేదీన హాలియాలోని లక్ష్మినర్సింహాగార్డెన్స్‌లో టాస్క్ వారిచే ఏర్పాటు చేసే మెగా జాబ్ ఫెయిర్‌ను సాగర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మెగా జాబ్ ఫెయిర్ వాల్‌పోస్టర్‌ను మండల పార్టీ కార్యాలయం ముందు అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మెగా జాబ్ ఫెయిర్ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 20 ప్రముఖ కంపెనీలకు సంబం ధించిన ప్రతినిధులు హాజరవుతున్నట్లు సాగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు ఉపయోగించు కోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, బందిలి పెదసైదులు, చేగొండి కృష్ణ, జానకిరాములు, షకీల్, రహీం, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పొట్ట కొడుతున్న కొండమడుగు విజయలక్ష్మీ స్పిన్నింగ్ మిల్లు : గాండ్ల రవి

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని విజయలక్ష్మీ స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను అందించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని యువజన సంఘాల జిల్లా నాయ కులు గాండ్ల రవి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో కంపెనీ ఏర్పాటు చేసి 25 ఏళ్లు కాగా నాటి నుంచి పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు చెల్లించడం లేదన్నారు. నాడు రూ.600 లతో ప్రారంభమైన కార్మికుల వేతనాలు నేటికీ రూ.10 వేలు మించలేదన్నారు. ఏటా చెల్లించాల్సిన ఇంక్రిమెంట్స్‌ను చెల్లించకుండా కార్మికుల హక్కులను హరించివేస్తున్నారన్నారు. కార్మికుల న్యాయమైన హక్కులను పరిష్కరించాలంటే వారిని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికుల హక్కుల కోసం వారికి అండగా ప్రతి ఒక్కరు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైతే లేబర్ కమిషన్‌కు కూడా పిర్యాదు చేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



అంగన్‌వాడి ఉద్యోగులపై ప్రభుత్వ అధికారుల వేధింపులు అరికట్టాలని, వారికి కనీస వేతనాలను అందించాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడిల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరాయి. సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అధికారుల వేధింపులు అరికట్టాలన్నారు. ఈ కార్య క్రమంలో షాయదా, ధనలక్ష్మీ, శోభారాణి, పద్మ, విశాల, లక్ష్మీ, సుజాత, రేణుక, జయమ్మ, మంజుల, తులసమ్మ, సుజాత, పాలమని తదితరులున్నారు.

**పత్రిక ప్రకటన**

**డాక్యుమెంట్ పోయినది...**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా హరి సురేష్‌కుమార్ తండ్రి హరి నాగభూషణంకు చెందిన **9041/6** నెంబర్ గల డాక్యుమెంట్ నేరేడుచర్ల నుండి చిల్లేపల్లిలోని బ్యాంకుకు లోన్ నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ట్యాంక్ కవర్‌పై నుండి జారి పడిపోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని మరియు ఈ డాక్యుమెంట్స్‌పై ఎలాంటి లావాదేవీలు జరిపినా చెల్లనేరవు. ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో సంప్రదించ గలరు.

ఇట్లు..
అడ్వకేట్, హుజూర్‌నగర్
ఆర్.వి.రమణారెడ్డి ,సెల్: **9963664014**

# గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించి అర్హత కలిగిన లబ్దిదారులను ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు, బీసీ కులాలకు లక్ష రూపాయల పంపిణీ లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. భవిష్యత్‌లో ఎంపిక చేసే గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం నివారించి అధికారులు చిత్తశుద్ధితో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో వేలాది మంది లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్నా అధికారులు సర్వే పేరుతో కాల యాపన చేస్తున్నారని వారు అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ రంగాన్ని సమాధి చేసి రాజకీయ ప్రయోజనాల కోసమే పథకాలను ఉపయోగిస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో



రాజకీయ జోక్యాన్ని అరికట్టి అర్హత కలిగిన లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నారసాని వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, కొండమడుగుల వెంకటేశ్వర్లు, గట్టు లింగయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అస్థికలు భద్రపర్చుకునే ప్రత్యేక లాకర్లు ప్రారంభం

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*


కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో ఉన్నటువంటి స్మశానవాటికలో బాలాజినగర్‌లోని వైకుంఠదామంలో దహన సంస్కారాల అనంతరం అస్థికలను భద్రపర్చుటకు గాను ప్రత్యేక లాకర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ తెలిపారు. లాకర్లను ఏర్పాటు చేసినటువంటి స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు వారికి పురపాలక సంఘం, పట్టణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ లాకర్స్‌ను కోదాడ పట్టణ ప్రజలతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల వారు కూడా ఉచితంగా ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఇప్పటి వరకు కోదాడ పట్టణంలోని లేని ఈ సౌకర్యాన్ని ప్రజల కోసం తీసుకురావడం చాలా



సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కౌన్సిలర్ లంకెల రమ నిరంజన్‌రెడ్డి, శానిటరీ ఇన స్పెక్టర్ యాదగిరి, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు గాధంశెట్టి శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ యాదా సుధాకర్, పందిరి సత్య నారాయణ, పయిడిమర్రి రామారావు, వెంపటి వెంకటరమణ, దాతలు అర్వ పల్లి వీరభద్రం, అర్వపల్లి శంకర్, చల్లా ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలు అమలు చేయాలి

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



దేశంలో న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలను అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామకు చెందిన అడ్వోకేట్ రాజుపై గురువారం అక్కడి సిఐ దురుసుగా ప్రవర్తించడం, అసభ్య పద జాలంతో ధూషించారు. ఈ సంఘటనకు నిరసనగా శుక్రవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రాల్లో రోజు రోజుకు న్యాయ వాదులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిన సీఐ న్యాయవాదిపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని, సదరు సిఐపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి జానీపాషా, కార్యవర్గ సభ్యులు చలం, నాగరాజు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, వేజెళ్ల రంగారావు, సిలివేరు వెంకటేశ్వర్లు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, అక్కిరాజు యశ్వంత్, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అమరుల పోరాటాలు నేటి తరానికి ఆదర్శం కావాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్స వాలను నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద నివా ళులు అర్పించారు. వారి పోరాటాలు నేటి తరానికి ఆదర్శం కావాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మునగాల పరగణాలో రైతాంగ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందన్నారు. పరగణాలో ఏ గ్రామానికి వెళ్లినా పోరాటంలో త్యాగాలు చేసిన వారి అడుగులు నేటికీ కనిపిసు_న్నాయన్నారు. కమ్యూనిస్టు పార్టీలు చేసే ప్రజా ఉద్యమాలను, పోరాటాలను పాలకులు బలహీనపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగమణి, భద్రమ్మ, వెంకటేశ్వర్లు, గోపి, శ్రీకాంత్, వెంకన్న, నరేష్, వీరయ్య, రాములు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలి

*మునగాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు మండల కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు ఈ నెల 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రాజెక్టు అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని అంగన్‌వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, అల్లి నాగరాజు, పరశురాములు, చింత లింగయ్య, ఆంజనేయులు, అంజిబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## ఓటర్ల నమోదుపై అవగాహన

*నడిగూడెం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. ఈ నెల 19 వరకు 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కుకు ధరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే నెలలో తుది జాబితా విడుదల చేస్తున్నందున అర్హులైన వారు ఓటర్ల నమోదుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సంద ర్భంగా పలువురు ఓటర్లు ఓట్లు చెక్ చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత ఎంతో విలువైనందున అర్హులంతా ఓటర్లుగా నమోదు అయ్యేందుకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, ఎంఈవో సలీం షరీఫ్, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

*మునగాల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18 నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంబ మవుతున్న దృష్ట్యా ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రకవారం ఎమ్మార్పీఎస్ రిలే నిర హార దీక్షలకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం సంఘీబావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహం పంపిణీ


*కోదాడ టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

గణేష్ చతుర్ధిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎంఎస్ జూనియర్ కళాశాలలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మోతె మండలం తుమ్మలపల్లి గ్రామస్తులకు వినాయక విగ్రహాన్ని అంద జేశారు. ఈ సందర్బంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ కోదాడ నియోజక వర్గంలో 100కు పైగా వివిధ గ్రామాలకు వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యా సంస్థల సీఈవో ఎస్ఎస్‌రావు, తుమ్మలపల్లి గ్రామస్తులు ప్రభాకర్, బన్నీ, మహేష్, ఉదయ్, జైపాల్, సోని, అధ్యాపకులు గంగాధర్ పాల్గొన్నారు.



# ధర్మపురి యువకుడి చొరవతో ఇబ్బందుల్లో ఉన్న

## పేద కుటుంబానికి రూ.1 లక్ష సాయం



ధర్మపురి,ప్రభాతవార్త :

క్యాన్సర్ వ్యాధి సోకి కొద్ది రోజుల క్రితం భార్య మృతిచెందగా,ఇద్దరు పిల్లలతో కలిసి పూరి గుడిసెలో ఉంటూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ పేద కుటుంబానికి ధర్మపురికి చెందిన ఓ యువకుడికి చొరవతో సిని హీరో విజయ్ దేవరకొండ రూ.1 లక్ష సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా భీమారం మండలం రాగోజీపేట్ గ్రామానికి చెందిన కొంపెల్లి రాజశేఖర్ కూలి పనిచేస్తూ,భార్య ఇద్దరు పిల్లలతో కలిసి పూరి గుడారంలో నివాసం ఉంటున్నాడు.ఏడాది క్రితం భార్యకు క్యాన్సర్ వ్యాధి సోకడంతో కష్టాలు మరిన్ని పెరిగాయి.వైద్య ఖర్చులతో సతమతమవుతుండగా కొద్దిరోజుల క్రితం తన భార్య మరణించింది.ఇద్దరు పిల్లలతో కలిసి గుడారంలో ఉంటూ తిండి ఖర్చులకు సైతం ఇబ్బందులు పడుతున్నాడు.ఇదిలా ఉండగా సిని హీరో విజయ్ దేవరకొండ ఇబ్బందుల్లో ఉన్న 100 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష చొప్పున రూ.1 కోటి సాయం అందిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.ధర్మపురికి చెందిన స్తంభంకాడి ఆదర్శ్ బిటెక్ చదువుతూనే కొంతకాలం నుండి విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఇంచార్జీగా కొనసాగుతున్నాడు.కాగా రాజశేఖర్ దీనస్థితిని తెలుసుకున్న ఆదర్శ్ స్పందించి వీరికి రూ.1 లక్షసాయం చేయించాలనే ఉద్దేశంతో సదరు రాజశేఖర్ కుటుంబ దీనస్థితిని విజయ్ దేవరకొండ టీం సభ్యులకు సమాచారం ఇచ్చారు.దాంతో వారు స్పందించి సాయం చేయడానికి ముందుకు వచ్చారు.దాంతో ఆదర్శ్ వెంటనే రాజశేఖర్‌ను హైదరాబాద్ తీసుకెళ్లగా,హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వేదికలో విజయ్ దేవరకొండ రూ.1 లక్ష చెక్కును రాజశేఖర్‌కు అందించారు.

**సాయం చేయించినందుకు సంతోషంగా ఉంది. స్తంభంకాడి ఆదర్శ్**



తీవ్ర ఇబ్బందులు ఉన్న పేద కుటుంబానికి పరోక్షంగా సాయం అందించే అవకాశం లభించడం సంతోషంగా ఉంది.పేద కుటుంబానికి సాయం అందించాలని సినీ హీరో విజయ్ దేవరకొండ టీం సభ్యులను కోరగానే,వారు స్పందించి సాయం అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం.

# తెలంగాణలో ప్రతి ఆలయానికి పూర్వ వైభవం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలుచేసి,రూ.5 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆలయంలో నెల రోజులుగా శ్రావణమాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఇంటింటా లలిత పారాయణం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో యాదాద్రి,కొండగట్టు,వేములవాడ,ధర్మపురి ఆలయాల అభివృద్ధి నిధులు 20 కోట్లతో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం నిమిత్తం కొండగట్టుకు నిధులు,గుట్ట రాజేశ్వర స్వామి కళ్యాణ మండపం,ఇతర పనులకు అనేక ఆలయాలకు నిదులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ పులి రమశ్రీధర్,డిఈ రాజేశ్వర్,ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్,ఉప అధ్యక్షులు కొత్త మోహన్,కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్,కోశాధికారి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గుడికందుల శ్రీనివాస్,నాయకులు ఒల్లెం మల్లేశం,శరత్ రావు,భోగ అరవింద్,తోట ప్రభు,ఏనుగుల రాజు,శేఖర్,సతీష్,ఆలయ కార్యవర్గ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచ్ దంపతులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ నేమూరిలత సత్యనారాయణను, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డిలను ఇబ్రహీంపట్నం గ్రామస్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని అందరూ మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప బాధ్యత ఇచ్చిన గ్రామానికి తానెప్పుడు ఋణపడి ఉంటానని కన్నీటి పర్వంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బద్దం గోపి, రైతుల జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాజశేఖర్, కనుక జగన్, రమేష్, శ్రీనివాస్, వంశీ, నరేష్, శ్రీకాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో చక్కటి పర్యావరణం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గ్రామాల్లో మొక్కలను సంరక్షిస్తూ పెంచడం వల్ల చక్కటి పర్యావరణం ఏర్పడుతుందని జిల్లా పంచాయితీ అధికారి దేవరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని విట్టంపేట గ్రామాన్ని డిపిఒ ఆకస్మిక సందర్శన చేశారు. ఈ సందర్భంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనంను, గ్రామాల్లో పరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల రాజరెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, తదితరులున్నారు.

## బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

గుండాల, ప్రభాతవార్త :



గుండాల మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో మరణించిన గోపాల్‌దాస్, బాలమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. అలాగే గోపాల్ దాస్ యాదయ్యకు పక్షవాతం వచ్చిందని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కూడా రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌దాస్, బిక్షమ్మతో పాటు స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:



పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని స్వయంభూ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అవరణలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పండుగలు, పూజలు ప్రజాహితం కోసమేనని, వాటి పేరుతో పర్యావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి శ్రీరాములు, అక్బర్, ఎస్‌వీఎస్ యూత్ సభ్యులు వసంత్‌కుమార్, గుండెబోయిన చరణ్‌యాదవ్, ఉదయ్, నాని, జ్యోతి, వైష్ణవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన అంగన్‌వాడి టీచర్ల సమ్మె

నకిరేకల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవదిక సమ్మె శుక్రవారం ఐదవరోజుకు చేరింది. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ఆ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, గౌరి, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్ధుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి, నాయకులు గుడుగుంట్ల బుచ్చిరాములు, కొపనఉపల అంజయ్య, పొడిశెట్టి అంజయ్య, పొడిశెటి వీరయ్య, భీమనబోయిన సైదులు, పుట్ట జానయ్య తదితరులు ఉన్నారు.

## లక్ష్మి నారాయణ మృతికి సంతాపం తెలిపిన దైద రవీందర్

నకిరేకల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు వద్ది లక్ష్మినారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం లక్ష్మినారాయణ మృతదేహాన్ని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రంగారెడ్డి, సురేందర్, యాదగిరిరెడ్డి, సత్యనారాయణ, సైదులు, నీరజ్ తదితరులు ఉన్నారు.

## 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన 2005-2006 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు కెఎంఆర్ గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా సమయాన్ని గడిపారు. అలాగే తమ తోటి స్నేహితుడు పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కనుకసంజీవ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**- చెవిలో పువ్వుతో నిరసన**

**- కొనసాగిన ఐదవ రోజు సమ్మె**

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



పేదల పిల్లలకు సేవలు చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు పర్మినెంట్ ఇతర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో ఐదవరోజు అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె కొనసాగింది. చెవిలో పువ్వుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనా న్నరు. పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి ప్రకటించాలన్నారు. బిఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. అనేక ఒత్తిడికి లోనవుతూ ఆరోగ్యాలు దెబ్బతింటున్నా యన్నారు. 28 ప్రధాన డిమాండ్లతో జరిగే సమ్మెకు ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. సమస్యలపై ప్రభుత్వాలు స్పందించ కుంటే సమ్మె చేయటం ప్రజాస్వామిక హక్కు అని హక్కుల సాధనకోసం ఉద్యమిస్తున్న అంగన్‌వాడీలు సమ్మెలో పాల్గొనకుండా ప్రభుత్వ యంత్రాంగం నిర్భంధాలకు గురి చేయడం సరైందికాదన్నారు. ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలపై నిర్భంధాలు మోపితే గ్రామాలను ప్రభావితం చేసే అంగన్‌వాడీలు ప్రభుత్వాలనే మార్చుతామన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటి సభ్యులు అద్దంకి నర్సింహ, సలివోజు సైదాచారి, తెలంగాణ అంగన్‌వాడీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి, ప్రమీల, పెండెం యాదమ్మ, ప్రకృతాంబ, పాదూరి లక్ష్మి, మంగ, సునంద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**సమ్మెకు టిడిపి మద్దతు ..**

గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరానికి తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇంఛార్జ ఎల్.వి.యాదవ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారి వెంట టియన్‌టియుసి జిల్లా నాయకులు ఎం..రఫి ఉన్నారు.

# మహిళలకు చట్టసభలలో 30శాతం అవకాశం కల్పించాలి

**మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి**

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*




మహిళలకు చట్టసభలలో 30శాతం అవకాశం కల్పించాలని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి డిమాండ్ చేశారు. అఖిల భారత మహిళ కాంగ్రెస్ 40వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం నల్లగొండలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు, మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మహిళలు ఉన్నత స్థానాలలో, ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడటానికి కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పించడంతోపాటు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిందన్నారు. మహిళలకు రక్షణ, భద్రత కరువైందని, రోజుకోచోట మహిళలు, కళాశాలల, పాఠశాలల విద్యార్థినిలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తుందని విమర్శించారు. దీంతో ఎంతోమంది మద్యానికి బానిసలై మృత్యువాత పడుతున్నారని, వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసలై అనారోగ్యంతో చనిపోతుండటంతో ఎంతో మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మద్యం అమ్మకాలతో తెలంగాణ రాష్ట్రంలో రూ. 35 వేల కోట్లు ఆదాయం వస్తుందన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మద్యానికి బానిసలుగా చేస్తుందని అర్థం చేసుకోవచ్చున్నారు. చిత్తశుద్ధి ఉంటే చట్ట సభలలో మహిళలకు 30శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలుసుజాత, స్వరాజ్యలక్ష్మి, భాగ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా అని దేవరకొండ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం గొట్టిముక్కల రిజర్వాయర్‌ను సందర్శించి గంగమ్మతల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని50 ఎకరాలకు సాగు,త్రాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గొట్టిముక్కల రిజర్వాయర్ పనులు 95శాతం పూర్తి కావడం జరిగిందని ,ఈ రిజర్వాయర్‌తో మండలం లోని 28వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగు తుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అయ్యన్న,ఎంపిటిసి నుతనగంటి సైదమ్మ రఘు,బద్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, జైహింద్ రెడ్డి,ఎరుకలి యాదయ్య, గంగలి పర్వతాలు, లింగం శ్రీను, నీటిపారుదల శాఖ ఈఈ ,డీఈ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైద్యరంగం చరిత్రలో విప్లవాన్ని సృష్టిస్తోంది

**రమావత్ దస్రూనాయక్**

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



ప్రజారోగ్య సంరక్షణ విషయంలో తెలంగాణ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తూ తెలంగాణ మాత్రమే కాకుండా యావత్ దేశ అవసరీలను తీర్చేందుకు ఏటా 10వేల మంది వైద్యులను తయారుచేసే దిశగా రాష్టం దూసుకు పోతుందని కొండమల్లేపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ వైద్యం రంగం చరిత్రలో విప్లవాన్ని సృష్టిస్తోందన్నారు. 2014లో కేవలం ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను కలిగి ఉన్న తెలంగాణ ఆరోగ్య సంరక్షణ రంగం ఈ ఏడాది మొత్తం 26కి చేరుకోవడంతో పరివర్తనాత్మక ప్రయాణాన్ని హైలెట్ చేశారు. ఈవిస్తరణ 2014లో వైద్య సీట్ల సంఖ్యను 2,850 నుంచి 2023 నాటికి 8,515కి పెంచింది తెలంగాణ యువతకు వైద్యవిద్యను అందుబాటులోకి తెచ్చేందుకు 85శాతం సీట్లు స్థానిక విద్యార్థులకు కేటాయించబడ్డాయి. ఈవిషయంలో హైకోర్టులో సానుకూల తీర్పువచ్చినందుకుగాను వైద్యారోగ్య శాఖామంత్రి టి.హరీష్‌రావు, వైద్యారోగ్యశాఖ అధికారులను ఆయన కృతజ్ఞతులు తెలిపారు.




# తెలంగాణ రాష్ట్రం క్రీడలకు అధిక ప్రాధాన్యం

**... రుద్రమదేవి నరేంద్రప్రసాద్**



*చింతపల్లి,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకుఅత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చి,రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తుందని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం కుర్మేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14,17 బాలబాలికల కబడ్డీ ,వాలీబాల్ ,ఖోఖో ఎంపిక పోటీలలో వివిద పాఠశాలలనుండి వచ్చిన పిఈటిలకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిద పాఠశాలల పిఈటి ఉపాద్యాయులుపాల్గొన్నారు.

# కుర్మేడు ముస్తాదారిగా గౌని రవి

*చింతపల్లి,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని కుర్మేడు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ముస్తాగిరి పదవికి 18మంది నామినేషన్‌లు వేసి పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించి ఎన్నికల్లో పాల్గొనగా,78 ఓట్లతో గౌని రవికి మస్తాగిరి పదవిదక్కడంతో గ్రామంలో గౌడ నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.18మంది అభ్యర్థులు పోటీ పడగా 9మంది అభ్యర్థులు భరిలో ఉన్నారు.శనివారం వారితో కల్లుగీత పారిశ్రామిక సంఘాలను ఎన్నుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గౌని రవి మాట్లాడుతూ గౌడ నాయకులందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ గీత వృత్తిదారులను ఎలాంటి సమస్యలు రాకుండా ముందుండి నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో అలవాలు శ్రీకాంత్,బుర్రి యాదయ్య, గౌని కాటం రాజు, ముద్దం శేఖర్, రైతు యాదయ్య, గౌని రాములు, గజ్జ ఆనంద్, గజ్జ పర్వతాలు, గౌడ నాయకలు , తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*చింతపల్లి,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో 2వ వార్డుకు చెందిన కొన్రెడ్డి వడ్డయ్య అపెండిక్స్ వ్యాధితో బాధపడుతూ సంజీవని హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, విషయం వార్డు మెంబర్ చింతకుంట్ల మమత రాకేష్ బిఆర్ఎస్ యువజన నాయకులు కొన్రెడ్డి సోమలింగం ద్వారా తెలుసుకుని వడ్డయ్యని శుక్రవారం పరామర్శించి ఆరోగ్యవిషయాలు తెలుసుకుని వైద్యఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను అందజేశారు. తన కార్యకర్తలు , ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.వారి వెంట రామకృష్ణ,కృష్ణయ్య, ప్రేమ్, రాకేష్, తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

తమ ఉద్యోగాలను పర్మినెంటు చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, అన్ని ప్రభుత్వ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ ఈ నెల 11 నుండి ప్రార ంభమయిన అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె కొనసాగుతూనే ఉన్నది.తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న ఆధ్వర్యంలో శుక్రవారం మంపిడిఓ కార్యాలయం నుండి నల్లగొండ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పేద ప్రజలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులలో ఎక్కువ శాతం మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవ ఆరే నని, ఇతర శాఖలలో వీఆర్‌ఏలు,గ్రామ సెక్రటరీలు, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినె ంటు చేసినట్లే వీరిని కూడా పర్మినెంటు




చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు వేముల లక్ష్మి, ఉమా, లక్ష్మి, సైదమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

# అంగన్వాడీలు బోనాలతో ర్యాలీ

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

అంగన్వాడీలు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లిలో జరిగిన అంగన్వాడీల ఐదవరోజు సమ్మె సందర్భంగా పట్టణంలో బోనాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్ ముత్యాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదురోజులుగా రాష్ట్రంలో సమ్మె చేస్తున్నా చర్చలు జరపకుండా ఐసిడిఎస్ కమిషనర్ ప్రభుత్వం, అంగన్వాడీలపై ఒత్తిడి తెస్తూ జిల ఆలలో పిడిలను, సిడిపిఓల నుంచి ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చేయాలనుకోవడం తగదన్నారు. సెంటర్ల తాళాలు ఇవ్వాలని బలవంతం చేస్తూ తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తక్షణం ప్రభుత్వం అంగన్వాడీల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొట్ల శోభ, ప్రాజెక్టు నాయకులు విజయలక్ష్మీ, పద్మ, జ్యోతి, రాధిక, కళ్యాణి, నిర్మల, సులోచన, అనిత, సువాలి, బజినిబాయి, అరుంధతి, నారాయణమ్మ, కమలమ్మ, వెంకటమ్మ, మంగి, అంజలి, సుజాత, రజిత, జయంతి, అలివేలు, ధనమ్మ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# పల్స శ్రీనుగౌడ్‌ను పరామర్శించిన అరవింద్ మీనస్, బూర నర్సయ్యగౌడ్

నకిరేకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:

బిజెపి కార్యకర్తలపై బిఆర్ఎస్ పార్టీ గుండాలు జరిపిన దాడిలో గాయపడిన నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర కో ఇంచార్జి అరవింద్ మీనస్, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్‌లు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికార మదంతో కళ్ళు మూసుకొని బిజెపి కార్యకర్తలను కొట్టించడం తన అహంకారాన్ని ప్రతిమ కావున ప్రజలు వీటిని చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగరవేసి చూపిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైల నర్సింహ పట్టణ



ప్రధానకార్యదర్శి మైల శ్రీనివాస్, చెవుగోని నాగయ్య, గుర్రం నాగచంద్రు, సింగ్గిరెడ్డిశ్యామ్‌రెడ్డి, వనం వేణు, మిరియాల యాదగిరి, కార్యదర్శి కొలూరి జానయ్య తదితర మిత్రులు పాల్గొన్నారు.

# సర్వీసుల క్రమబద్ధీకరణ ప్రజాస్వామిక డిమాండ్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త




సర్వీసుల క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న నిరసన కార్యక్రమాలు శుక్రవారం కొనసాగాయి.నిరసన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఎం జి యు ప్రాంగణంలో నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎంజియు పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం సంఘీభావం తెలియజేసింది.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ విధానం ద్వారా అనేక ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా ప్రభుత్వం గమనించి అందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు.ఎంజియు కాంట్రాక్ట్ అధ్యాపకుల ప్రతినిధి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జెఎల్‌డిఎల్ అధ్యాపకులను క్రమబద్ధీకరించిన విధంగానే యుజిసి నిబంధనల మేరకు తమను కూడా క్రమబద్ధీకరించడానికి అన్ని అవకాశాలు మెండుగా ఉన్నాయని, నిబంధనలు ఒక సాకుగానే చూపుతున్నారని అన్నారు.నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధి గుణాత్మకమైన మార్పుకు ఉన్నత విద్యలో సంస్కరణలు జరగాలని, అందులో అధ్యాపకుల క్రమబద్ధీకరణ అత్యంత హేతుబద్ధమైన చర్య అన్నారు.కార్యక్రమంలో డా॥శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రుడు, శివశంకర్, డా॥పందరయ్య, డా॥భిక్షమయ్య, ఆంజనేయులు, మౌనిక, రాజేశ్వరి, అఫ్రీన్, జ్యోతి, రామకృష్ణ, షరీఫ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

రామన్నపేట, సెప్టెంబరు15 ప్రభాతవార్త



అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ కోరుతున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి సత్తిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన దీక్ష శిబిరాన్ని వారు శుక్రవారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, వారు చనిపోతే 20వేలు రిటైర్డ్ అయితే లక్ష రూపాయలు ఇస్తామని వెంటనే దీక్షను ఉపసంహరించుకోవాలని చెప్పడం హేయమైన పద్ధతని స్పష్టం చేశారు. ఇలాంటి చులకన వాఖ్యలు చేయడం మానుకుని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా చూడాలని, రాబోయే ఎన్నికల్లో వారితో ప్రజలు కూడా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నీల యాదయ్య, పోచబోయిన నర్సింహ, సిరిగిరెడ్డి నరసింహారెడ్డి, పోచబోయిన మల్లేశం, రాపోలు యాదగిరి, రాపోలు వెంకటేశం, జెల్లా వెంకటేశం పాల్గొన్నారు.




# కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగిళ్ళ రాందాసు మరియు మాచర్ల సైదులు కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించి ఇరు కుటుంబాలకు రూ.15వేల చొప్పున మొత్తం రూ.30వేలు అందజేశారు. అనంతరం మాచర్ల ఎల్లమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. గ్రామానికిచెందిన యలమకంటి రమేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన మస్కు సాయి స్వరూప్‌రెడ్డికి రూ. 1లక్ష సిఎం సహాయ నిధి చెక్కును అందజేశారు.

# గొల్ల, కురుమల అభివృద్ధికి కృషి

నకిరేకల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:



గొర్రెల పెంపకం వృత్తిగా జీవిస్తున్న గొల్ల, కురుమల ఆర్థిక సామాజిక అభివృద్ధికి అర్హులైన వారికి గొర్రె పిల్లల యూనిట్లు పంపిణీ చేస్తున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు.నకిరేకల్ మండల కడపర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రెండవ విడత గొర్రెల యూనిట్లను శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారు.

# నర్సిరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటా

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



ఉద్యమకారుని మరణం చాలా బాధాకరమని, నర్సిరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు నర్సిరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు.వారికి తక్షణ సహాయంగా రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఆయన వెంట స్థానిక నాయకులు వేముల నర్సింహ్మా, చంద్రశేఖర్, భిక్షం తదితరులు ఉన్నారు.

# వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

## వ్యాధులు ప్రభలకుండా దోమల నివారణకు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: డెంగ్యూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు యాంటి లార్వా, ఫాగింగ్ డ్రైనేజీ కాలువల శుభ్రం నీటి నిలువ లేకుండా చూడడం, ఇతర పారిశుద్య చర్యలు చేయడానికి మున్సిపల్,పంచాయతీ,మలేరియా సిబ్బందికి కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో వైద్య, ఆరోగ్యశాఖ డాక్టర్లు, ఎంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు పిహెచ్‌సిలు,బస్తీ దవఖానల్లో వ్యాధినిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాటుల డెంగీ కేసులు నమోదవుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందించడంతో పాటు, వ్యాధులు ప్రభలకుండా దోమల నివారణకు పారిశుద్య చర్యలను ముమ్మరం చేయాలని అన్నారు. అన్ని పిహెచ్‌సిలలో, బస్తీ దవఖానల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్యశాఖ ఇప్పటికే కిట్లను సిద్ధం చేసింది. డెంగి కేసులు నమోదైన ప్రాంతాల్లో వైద్య అధికారులు ఫీవర్ సర్వేచేయడం దోమల నివారణకు ఎంటమాలజీ, విభాగంతో పాటు మున్సిపల్, పంచాయితీ సిబ్బందితో కలిసి యాంటి లార్వా, ఫాగింగ్, డ్రైడే వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డెంగ్యూ కేసుల వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎంపిడివోలు, ఎంపిఓలు, డాక్టర్లు, ఎంపిపిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులతో మండల స్థాయి సమావేశములు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు మాస్టర్ చెకప్‌లో భాగంగా ఎనిమిది రకాల టెస్టులను చేసి రిపోర్టులను అందజేయాలని ఆయన తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మహిళా ఆయుష్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులను, మెడికల్ కళాశాల మహిళా డాక్టర్లు, ఉమెన్ స్టూడెంట్‌లకు విధులు కేటాయించాలని ఆయన ఆదేశించారు.మహిళా మెడికల్ క్యాంపులకు క్షేత్రస్థాయిలో ఏపిఎంలు, సిసిలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహిళలను మహిళా ఆరోగ్య మెడికల్ క్యాంపులకు తరలించి వైద్య చికిత్సలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన ఆదేశించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానికసంస్థల అధనపుకలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డియఅండ్‌హెచ్‌ఓ డా.కొండల్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లచ్చు, డిసిహెచ్‌ఎస్ డా.మాత్రు, మెడికల్ కాలేజీప్రిన్సిపాల్ డా. రాజకుమారి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందంజ : ఎమ్మెల్యే

**చింతపల్లి,15,సెప్టెంబర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలని ప్రభుత్వం క్రీడలను నిర్వహించడం జరుగుతుందని దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలను ఎమ్మెల్యే శుక్రవారం జ్యోతి ప్రజ్వల చేసి క్రీడలను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శరీర దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. క్రీడాకారులు క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో విజయం సాధించాలని రాష్ట్రానికి పేరుతేవాలని అన్నారు.క్రీడాకారులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసిందని, క్రీడాకారలుకు అని సదుపా యాలు కల్పించి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవాని పవన్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకు లు కంకణాల వెంకట్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,టివిఎన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,



రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిసెల్ అధ్యక్షులు చాంద్‌పాషా, బిఆర్ఎస్ నాయకులు కుంబం శ్రీశైలం, రాటకొండ నరేంద్ర ప్రసార్, దండేటికార్ ప్రసాద్, యసాని రాజవర్ధన్‌రెడ్డి బాదేపల్లి పులిరాజ్, ఈరటి మల్లేష్, చింతకుంట్ల విజయ్, వాంకుడావత్ బాల్ సింగ్, రవీందర్‌గౌడ్, సిమర్ల కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య**

**- బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామం, కొండాపూర్ గ్రామంన ఉండి సుమారు 400ల మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బీర్ల ఐలయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీర్ల అయ్యిలమ్మ మాట్లాడుతూ .. వాసాలమర్రి, కొండాపూర్ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మదుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, ఎంపీఈసీ మోహన్‌బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మట బాబు. పలుగుల వెంకటేశ్వర్లు, భూపాల్‌స జనార్ధన్ నర్సంలు పోచరాజుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న జరిగే సోనియాగాంధీ బహిరంగసభను జయప్రదం చేయండి



**వలిగొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ ఈ నెల 17న హైద్రాబాద్‌లో జరిగే భారీ బహింరగ సభకు మండలం నుండి వేలాది మంది తరలి వచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సాయిగణేష్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలలో పార్టీ పతనం అవుతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు కాకపోతే ముందు ముందు నా తెలంగాణ బిడ్డలు గుర్తించి ఆదర్తిరన్న నమ్మకంతోనే తెలంగాణ ఇచ్చారని, ఆ తల్లి మన తెలంగాణకు వస్తే యావత్ తెలంగాణ ప్రజానీకం ఆమెను చూడడానికి లక్షలాదిగా తరలివచ్చి ఆమెకు నిరాజనాలు అందజేస్తారని అన్నారు. మండల ప్రజలు ఆమె బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి ఆమెను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సామ రాంరెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, నాయకులు గుండల ధానయ్య, బడుగు సత్యనారాయణ, పలుసం సతీష్‌గౌడ్, బత్తిని సైదులుగౌడ్ మామిడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు
# అనుమతులు తీసుకోవాలి

**మండపాల వద్ద నిబంధనలు పాటించాలి**

**ఎస్పీ రాజేంద్రప్రసాద్**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** శాంతి, సామరస్యానికి పాటుపడాలని, సోదరభావంతో అందరు గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గణేష్ నవరా త్రులకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. మండపాల వద్ద డిజెలకు అనుమతి లేదన్నారు. భక్తిభావంతో జరుపుకోవాలన్నారు. గణేష్ విగ్రహాలను రహదారుల మధ్యలో ఏర్పాటు చేయవద్దని సూచించారు. పబ్లిక్ స్థలాలైతే గ్రామపంచాయితీ, మున్సిపాలిటీల అనుమతి తీసుకోవాలన్నారు. ఉత్సవాలు ముగిసేంత వరకు కమిటీ సభ్యులంతా 24 గంటలు మండపాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదని సూచించారు. విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరి అన్నారు. వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయవద్దని, రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు చేయవద్దన్నారు. భక్తి సంబంధిత పాటలు మాత్రమే ప్రసారం చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఉత్సవ కమిటీ సభ్యులదే భాద్యత అన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మైకులను వినియోగించాలన్నారు. డిజెల ఏర్పాటు, బాణాసంచా కాల్చేందుకు అనుమతి లేదన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ మేరకు పటిష్ట భ ద్రతా చర్యలు చేపట్టినట్లు ఎసీ ్ప రాజేం ద్రప్రసాద్ తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం

**ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**కేతేపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో రూ.15లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు మరియు రూ. 68లక్షలతో తుంగతుర్తి టూ భీమారం బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంతో అన్ని గ్రామాలూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. అందుకు జాతీయ అవార్డులు రావడమే నిదర్శనమన్నారు. అన్ని రంగాల్లో అవార్డులు దక్కించుకోవడంతో రాష్ట్రం రోల్ మోడల్‌గా మారిందన్నారు. 9 సంవత్సరాలలో కెసిఆర్ నాయకత్వంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.

# క్రీడా రంగానికి క్రీడాకారులు వన్నె తేవాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

క్రీడాకారులు క్రీడారంగానికి వన్నె తేవాలని కోదాడ నియోజకవర్గాన్ని క్రీడా హబ్‌గా మారుస్తామని, క్రీడాకారులకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా తన భాగస్వామ్యం ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడలు(ఎస్‌జిఎఫ్) శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు. క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో క్రీడాకారులకు కొదువ లేదన్నారు. స్వంత ఖర్చులతో క్రీడలను నిర్వహించిన ఎమ్మెల్యేకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆజంబాబా, వా ్యయామ ఉపాధ్యాయులు మల్లేశం, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగేశ్వరరావు, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, రాజేష్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులకు సన్నద్ధం కావాలి : కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి





**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులకు నిబద్ధతతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సెక్టోరల్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ముందు, పోలింగ్ సందర్భంగా పోలింగ్ అనంతరం వివిధ స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించవలసి ఉంటుందని, ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల పర్యవేక్షణకు 62 రూట్లలో 73 మంది సెక్టార్ అధికారులుగా, 62 మంది పోలీసు సెక్టార్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో నియమింపబడిన సెక్టార్ అధికారులు పోల్ డే వారం రోజుల ముందు నుండి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌గా వ్యవహరింపబడతారని తెలిపారు. ఒక సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు ఉంటాయని, పోలింగ్ ముందు పోలింగ్ లొకేషన్లు, ఓటర్లు, వల్నరబిలిటీ మ్యాపింగ్, పోలింగ్ తర్వాత బాధ్యతలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధితలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్, ర్యాంప్, త్రాగునీరు, లైటింగ్, విద్యుత్, హెల్ప్ డెస్క్, టాయిలెట్స్ తదితర వసతులు ఉండేలా పరిశీలించాలని తెలిపారు. నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, ఎప్పటికప్పుడు నిర్ణీత ప్రొఫార్మాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఎన్నికల విధులలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎన్నికల ప్రవర్తనా నియమావళిని) ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక వ్యక్తుల గుర్తింపు, పోలింగ్ రోజు ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా, అధిక శాతం పోలింగ్ జరిగేలా కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు రిజర్వ్ ఈవిఎం యంత్రాలు, ఎక్స్ ట్రా పవర్ బ్యాక్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ సమయానికి ప్రారంభం అయ్యేలా, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని తెలిపారు. మీ సెక్టార్ పరిధిలోని అధికారులు, బూత్ లెవల్ అధికారులు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా మీవద్ద ఉండాలని, మీ సెక్టార్‌పై, పోలింగ్ స్టేషన్‌ల మీద, రూట్‌ల పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మీ మీ గ్రూపులలో పోస్ట్ చేసే సమాచారంపై అవగాహన కలిగి ఉండాలని, సెక్టార్ పోలీస్ అధికారులతో సమాచారం పంచుకోవాలని, తరచుగా జూమ్ టెలికాన్ఫరెన్స్, సమావేశాల ద్వారా ఎన్నికల విధులపై మీతో సమీక్షించడం జరుగుతుందని, ఎన్నికల విధులలో అలక్ష్యంగా ఉండకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులు ఎన్నికలలో పాటించవలసిన విధులు బాధ్యతలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షనా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, ఇ.ఆర్.ఓలు(తహిసిల్దార్‌లు), ఎంపీడీఓలు, సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై వేధింపులు ఆపాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త :** అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ అధికారులు వేధింపులు అరికట్టాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సమ్మెపై అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. సమ్మె సందర్భంగా ఐసీడీఎస్ అధికారుల అంగన్వాడీ సెంటర్స్ తాళాలు పగలగొట్టి సూపర్ వైజర్స్, సీడీపీఓలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కి 10 లక్షలు, అయాలకు 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) నాయకురాలు జ్యోతి సునీత, శ్యామల, రజిని, స్వరూప, పద్మ, స్వప్న, క్రాంతి, శాంతి, లావణ్య, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్ష

## అన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష పకడ్బందీ ఏర్పాట్ల నడుమ శుక్రవారం జరిగిన టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ పట్టణంలోని పేపర్-1 పరీక్షకు 26 కేంద్రాలు. పేపర్-2 పరీక్షకు 23 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పేపర్-1 పరీక్ష ఉదయం 9-30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగింది. 6183 అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4983 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. పేపర్-1 పరీక్షకు 1200మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2-30 నుండి సాయంత్రం 5గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. పేపర్-2 పరీక్షకు 5159 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 4588మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 571 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మిర్యాలగూడ పట్టణంలోని అన్ని పరీక్ష కేంద్రాలను నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి



బొల్లారం బిక్షపతితో పాటు తహశీల్దార్ హరిబాబు, మండల విద్యాధికారి బాలాజీనాయక్, గుడిపాటి కోటయ్యయాదవ్‌తో పాటు రూట్ అఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తనిఖీలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద టిఫిన్స్ సెంటర్లు, జనరల్‌స్టోర్స్ కిటకిటలాడాయి. పట్టణలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.


# డివిజన్‌స్థాయి క్రీడాపోటీలకు గుండ్రాంపల్లి విద్యార్థులు




**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

మండలస్థాయి ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల్లో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈనెల 13,14 తేదీలలో చిట్యాల పురపరిధిలోని ఉన్నత పాఠశాల మైదానంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖో-ఖో ఆటలో శిరీష, సంజన, శ్రీవల్లి, అక్షయ, అఖిల, హన్సిక, రామ్ చరణ్, నాగచైతన్య, కబడ్డీ ఆటలో రిషిక, అక్షిత, అక్షిత, రాంకిరణ్, వాలీబాల్ ఆటలో నాగ చైతన్య, వైశాలి, అభినయ, అఖిల ఉత్తమ ప్రతిభ కనబర్చి నల్లగొండ డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి చెన్నూరు నర్సింగరావు తెలిపారు. విద్యార్థులు బాల్యం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. నల్లగొండ డివిజన్ స్థాయిలో జరుగనున్న ఆటల పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ రత్నం పుష్ప నర్సింహ, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, విద్యాకమిటీ చైర్మన్ బత్తుల నర్సింహాగౌడ్, వెంకట్‌రావు, శ్రీనివాసులు, రాంరెడ్డి, అండాలు, వ్యాయామ ఉపాధ్యాయురాలు సిహెచ్ సంధ్యారాణి తదితరులు అభినందించారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతం



**భువనగిరి ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్స్ స్కూల్, సెయింట్ ఎలిజిబెత్ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. పేపర్-1 సంబంధించి 2976 విద్యార్థులకు గాను 2385 మంది హాజరైనారు. పేపర్-2కి సంబంధించి 2557 హాజరైనారని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని తెలిపారు.

# నిండు గర్భిణిని చంపిన భర్త

**మర్రిగూడ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

మండలంలోని అజిలాపురం ఈనెల 10న హఠాత్తుగా మృతి నొందిన ఏడు నెలల నిండు గర్భిణి బాల సుస్మిత (20) మృతదేహంపై పీఎంఈ నిర్వహించిన వైద్యుని అభిప్రాయం మేరకు శుక్రవారం నిందితుడు వడ్త్యా శ్రీకాంత్ తండ్రి రాములును అరెస్టు చేసినట్లు మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు. ఊపిరాడకుండా చేసిన కారణంగా మరణం సంభవించిందని పోస్టుమార్టం రిపోర్ట్‌లో తేలినట్లు తెలిపారు. తదుపరి నిందితుడు కూడా నిజం ఒప్పుకున్నట్లు తెల్పారు. నిందితుడిని దేవరకొండ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా, రిమాండ్ నిమిత్తం జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు మర్రిగుడ ఎస్సై కే. రంగారెడ్డి తెలిపారు.



# అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

*మోతె, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

కులాలకు అతీతంగా, అన్ని మతాల వారు దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతిక అని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మోతె మండలం కరక్కాయలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దర్గాను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండగలను భక్తి శ్రద్దలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఒకవైపు సంక్షేమం, మరోకవైపు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇతర రాష్ట్రాలను చూస్తే మతాల మధ్య మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, అనేక కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. కానీ తెలంగాణలో ఆ శక్తులకు చోటులేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతోని ఈ ప్రభుత్వం అన్ని మతాలకు సంబంధించినటువంటి ఔన్నత్వాన్ని చాటుతుందని తెలిపారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ని ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మండల యూత్ అద్యక్షులు పాసా, ఎంపీటీసీల ఫోరం అద్యక్షులు కాంపాటి వెంకన్న, సర్పంచి యుగందర్‌రెడ్డి, ఎంపీటీసీలు బాబు, మహేందర్ ముస్లిం మైనార్టి నాయకులు, డాక్టర్ మల్లికార్జున్, గ్రామశాఖక అద్యక్షులు మదుసుదన్‌రెడ్డి, నాయకులు వీరస్వామి, నర్సిరెడ్డి, ఉపేందర్, దేవల కట్ట నర్సయ్య, చంటి, భోజ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రభుత్వం వివిధ పథకాల కింద గ్రామాలాభివృద్దికి అందిస్తున్న నిధులతో చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ అవరణంలో నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ నాణ్యత నియంత్రణ సబ్ డివిజన్ కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో చేపట్టే వివిధ పథకాల్లోని రహదారులు, డ్రైనేజీలు, భవన నిర్మాణ పనుల్లో నిర్దేశిత నాణ్యతను పాటించేలా అధికారుల నియంత్రణ పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం ఇంజనీర్స్‌డేను పురస్కరించుకొని భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ అధికారులైన డిఇలు మేకల చెన్నకేశవులు, వెంకటేశ్వర్‌రావు, ఎఇ చిల్లంచర్ల అదినారాయణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, పిఎసిఎస్



చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, సర్పంచులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), చౌగాని బిక్షంగౌడ్, బోగబోయిన రాజుయాదవ్, బారెడ్డి అశోక్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, భానావత్ లలితాసక్రునాయక్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, సైదానాయక్, సుజాతరమణ, ఎంపిటిసి ఇజ్రాయిల్, ఎఇలు నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై కిశోర బాలికలు అవగాహన కల్గి ఉండాలి

*మాడ్గులపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

కిశోర బాలికలు పౌష్టికాహారంపై పూర్తి అవగాహన కలిగి పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఐసిడిఎస్ దామరచర్ల కిశోరబాలికలు పౌష్టికాహారంపై పూర్తి అవగాహన కలిగి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంతో ఉండాలని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ అన్నారు. పోషకమాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు మాడ్గులపల్లి మండలం అగామోత్కూరు సెక్టార్ పరిధిలోని కుక్కడం గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పౌష్టికాహారం స్టాల్‌ను ఏర్పాటుచేసి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాలికలు 18ఏళ్లు పూర్తయిన తర్వాత మాత్రమే వివాహం చేసుకొని బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. కిశోర బాలికలలో రక్తహీనత అరికట్టేందుకుగాను బెల్లం పల్లీలు నువ్వులు ఎండు ఖర్జూరా, ఎండు ద్రాక్ష, పాలకూర,కరివేపాకు, తోటకూర, మునగాకు,



బచ్చలికూరలతో పాటు చిరుధాన్యాలు, పప్పు దినుసులు కూరాయలు తమ రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజిని, సునీత, నాగమణి, కెజిబివి ప్రత్యేక అధికారి వసంతకుమారి, ఉపాధ్యాయులు జ్యోతి, అనూష, కల్పన, సునీత యోసాతవో జేబున్నిసా తిరుపమ్మ, రామేశ్వరి, నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, వడ్డే సరిత, బొమ్మకంటి వెంకటమ్మ, మిర్యాల హేమలత, ఊర్మిల, బట్టు రజిత, జానకి, పార్వతిలతో పాటు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

*వేములపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి సబ్బండ వర్గాలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కామేపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 100మంది కార్యకర్తలు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన హుస్సేన్, పర్వతం రాములు, సైదులు, వెంకన్న, సాలయ్య, దర్గయ్య తదితరులకు ఎంఎల్ఎ గులాబీ కండువా కప్పి పార్టీలోనికి స్వాగతించారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ సబ్బండ వర్గాల పేదలను ఆదుకునే లక్ష్యంతో అనేక పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీకొరకు కష్టపడే కార్యకర్తలతో పాటు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, వేములపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఉత్తెర్ల వెంకటేశ్వర్లు, కొనకంచి చంద్రశేఖర్, నిడుగొండ రామచంద్రు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# పాత్రికేయుడు దశరధను పరామర్శించిన ఎమ్మెల్యే భగత్

*త్రిపురారం,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



త్రిపురారం మండల నమస్తే తెలంగాణ పాత్రికేయులు రేవూరి దశరథ ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందిన అనంతరం ఆయన తన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం ఆయన స్వగ్రామం రాగడపలో బాధితుడు దశరథను పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ,నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షులు పోషబోయిన సైదలు యాదవ్, మాజి సర్పంచ్ రేవూరి కోటయ్య, రవి నాయక్, జాల పాపయ్య, సైదలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*త్రిపురారం,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*



అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకుని గర్భిణీలు,బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ ఫరీదా బేగం అన్నారు. పోషకాహార మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని లచ్చతండా గ్రామంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడ ుతూగరి ్భణీలు,బాలింతలు రోగాలబారిన పడకుండా చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారంతో పాటు ఆకు కూరలు, పాలు,పండ్లు,గుడ్లు తదితర పోషకాలతో కూడిన ఆహారాన్ని బాలింతలు, చిన్నారులకు అందించాలని అన్నారు. గర్భిణీలు పోషకవిలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగతా నాయక్, అంగన్వాడీటీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లందేలా చర్యలు చేపట్టాలి

*త్రిపురారం,15,సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గ్రామంలో ప్రజలందరికీ మిషన్ భగీరథ పథకం కింద మంచినీళ్లు అందేలా సరఫరా అవసరమైన చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ పర్యవేక్షణ ఇంజనీర్ సురేష్ అధికారులకు ఆదేశించారు. మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు అన్ని వీధులకు , ఇండ్లకు సరఫరా కాకపోవడంతో గ్రామస్తుల ఫిర్యాదుమేరకు శుక్రవారం ఆయన గ్రామాన్ని సందర్శించి స్థానిక అధికారులతో మాట్లాడారు. మిషన్ భగీరథ గ్రిడ్‌నుండి గ్రామానికి అవసరనమైన మంచినీరు అందిస్తున్నప్పటికీ అవిలీకై కొన్ని వీధులకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. దీనిపై స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారి డి.ప్రతాప్ నాయక్ గ్రామ పంచాయతీ పాలకమండలి ,సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అందరికీ మంచినీరు అందేలా తగిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ ముజీబుద్దిన్,డిఈ మధు,ఏఈలు విశాల్‌రెడ్డి, మోహన్‌గాంధీ, సిబ్బంది సతీష్,గ్రామస్తులు ,తదితరులు ఉన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)

ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నల్లగొండ ఎంపి, టిపిసిసి మాజీ చైర్మన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేశంలోనే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో నిలిచిన విధంగానే విజయభేరి సభకు జనసమీకరణలో నెంబర్‌వన్‌గా నిలవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం, రాహుల్‌గాంధీని భారత ప్రధానిగా చేయడానికి మొదటి అడుగు వేసేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, వంగవీటి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)

మండలంలోని చీదెళ్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం చీదెళ్ల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించిన ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమన్నారు. భూమి, భుక్తి, వెటిచాకిరీ విముక్తి కొరకు సామాన్యులు సైతం ఆయుధాలు పట్టుకుని దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా నడిపిన మహత్తర పోరాటమని, ఆనాటి పోరాటానికి కులం, మతం లేదని ప్రజలదరై కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ఎర్రజెండా, తుపాకి పట్టుకుని భూస్వాములను తరిమికొట్టి లక్షల ఎకరాల భూములను పంచిన చరిత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట ప్రాంతానికి ఉందన్నారు. అలాంటి



చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ బిజెపి రాజకీయం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, మడ్డి అంజిబాబు, కొండమీది రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన అన్నదమ్ములు తూముల సాయి ప్రసాద్, మోహిత్‌లు వారి తండ్రి తూముల జగదీశ్వర్‌రావు జ్ఞాపకార్థం మండలంలోని గ్రామాల్లో ఆసక్తి కలిగిన గణేష్ యూత్ సభ్యులకు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ తండ్రి జ్ఞాపకార్థం సుమారు రూ. 4 లక్షల వ్యయంతో 25 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సభ్యులు సద్వినియోగం చేసుకుని వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నూనావత్ నరహరి, ఒగ్గు వినోద్, చిన్నపంగి నాగరాజు, ఒగ్గు రాజు, భాస్కర్, రాము, హుస్సేన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# మిరప సాగు పద్ధతిపై రైతులకు శిక్షణ

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడిపల్లి శాస్త్రవేత్తల బృందం మిరప సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త బి. లవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప సాగు చేస్తున్న రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. మిరప రైతులు నీటి వసతి గల నేలల్లో మొక్కల మధ్య సాధారణ దూరం, నేల స్వభావాన్ని బట్టి ఎంచుకుని రెండు వైపులా అచ్చులుగా దున్నుకోవాలన్నారు. పంటలో కలుపు మొక్కలు ఉన్నట్లయితే మొక్కలు నాటిన 25 రోజుల తరువాత క్విజాలోఫాస్ ఇథైల్ ఎకరానికి 400-500 మి.లీ మొక్కలపై పడకుండా జాగ్రత్తగా పిచికారీ చేయాలన్నారు. మొక్కలను నాటిన 20-25 రోజుల్లోపు ఎకరానికి నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను తగిన మోతాదులో వేసుకోవాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆదర్శ్, సురేష్, రైతులు సీతారాంరెడ్డి, పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వినూత్న నిరసన

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



అంగన్‌వాడీలు చేపట్టిన దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భగా ఆ సంఘం నాయకురాలు బొలిశెట్టి భాస్కరమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పెన్షన్ పెంచాలని తమ నాయకులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు మంజుల, జయమ్మ, జానీబేగం, లలిత, మంగమ్మ, లక్ష్మమ్మ, నిర్మల, నాగమణి, మణి, నాగలక్ష్మి, బుజ్జమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



సూర్యాపేటకు చెందిన ఎస్‌విఆర్ గుండె ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ మదన్‌కుమార్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 120 మందికి గుండె, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అఖిల్, అసిస్టెంట్ మేనేజర్ హర్ష, పిఆర్‌వో వీరేంద్రచారి, ఆర్‌ఎంపి కట్టెల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# 27వ వార్డులోని అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహార వారోత్సవాలు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):



సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల స్థానిక 27వ వార్డులోని అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహార వారోత్సవాలు, అన్నప్రాశన వార్డు కౌన్సిలర్ చిరివెళ్ల లక్ష్మీ కాంతమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి వర్యులు జగదీష్‌రెడ్డి అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేశారని, రానున్న రోజుల్లో అంగన్వాడి కేంద్రాలు అప్‌గ్రేడ్ కాబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, పద్మ, సునీత, ఆయాలు, నాగమణి, శ్రీలత, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఆలేరు, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):



ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజున స్థానిక మున్సిపల్ పరిధిలో మొదటి వార్డులో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాను ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి ఎక్కడ వేసిన గింజ అక్కడే ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని తెలిపారు. రేపు తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభకు తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, కౌన్సిలర్ చింతపాణి సునీత శ్రీనివాస్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ జైన్, వల్లపు ఉప్పలయ్య, ఎగ్గిడి మల్లయ్య, అంగడి ఆంజనేయులు, జహంగీర్, అజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

ఆలేరు, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త):



గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆలేరు ఎమ్మెల్యే ఆలేరు ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని సీపీఎం సభ్యులు ఎంఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో రైల్వే స్టేషన్ ఆవరణ ముందు గోడపత్రికల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు మోరిగాడి రమేష్, సుధగాని సత్యరాజయ్య, నల్లమాస తులసయ్య, గణగాని మల్లేశం, పిక్క గణేష్, చెన్న రాజేష్, మాదాని నవీన్, మిట్ట శంకరయ్య, మోరిగాడి అశోక్, మొరిగాడి అజయ్, వడ్డేమాన్ బాలరాజు, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, చౌడబోయిన యాదగిరి పోన్న లక్ష్మయ్య, గ్యార బాస్కర్, బండ శ్రీను, మోదీగారి అంజయ్య, పటేల్ గూడెం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట పట్టణం అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయూ) మండల అధ్యక్షురాలు అంశం శోభ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు 70వేల మంది ఐదు రోజులుగా వివిధ రూపాల్లో ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులపై కనికరం చూపడం లేదని, ఇకనైనా మా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ సెంటర్ నుండి బోనాలతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్‌లు సెంటర్‌ల తాళాలు పగలకొట్టి సూపర్‌వైజర్ సీడీపీవోలు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆది సరైంది కాదని అన్నారు. మేము అధికారులు సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్నామని గుర్తు చేశారు.



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నామని, కనీసం వేతనం రూ.26ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్‌లకు రూ.10లక్షలు, రూ.5లక్షలు ఇవ్వాలని, అందరిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సమ్మెలో రాంపల్లి వరలక్ష్మి, సునీత, కళ్యాణి, గద్దం పాపమ్మ, సత్యలక్ష్మి, కల్పనా, శోభారాణి, రమాదేవి, శోభ, సునీత, సయమ, అను, రాధా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణం నుంచి, ఆలేరు మండలం గోల్కొండ నుండి 300 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. గుండాల మండలం సుద్దాల, రామారం గ్రామాల నుండి 300 మంది, బొమ్మలరామారం మండలం బండకాడిపల్లి గ్రామం నుండి 100 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణం నుండి పెళ్లిమెల్లిన శ్రీధర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కొన్నాల నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం, శివరాత్రి నరేష్ బిఆర్ఎస్ పార్టీ



ఆరోవాడు అధ్యక్షులు, ఆలేరు నుండి గంగుల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, భాకి రామచంద్రయ్య సర్పంచ్ గోల్కొండ, గుండాల మండలం నుండి ఎండి.ఖలీల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, అమరావతి శోభన్ బాబు ఎంపీపీ గుండాల, బొమ్మలరామారం మండలం నుండి పొన్నాల వెంకటేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంపీపీ బొమ్మలరామారంలతోపాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సంతకాల సేకరణ

**భువనగిరి ప్రభాతవార్త:**

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పట్ల కిరణ్ కుశ వైఖరితో ఉన్నదని అట్ల నిరంకుశ వైఖరి ఉన్నదని ఏళ్ల తరబడిగా పనిచేస్తూ పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కార్మికులకు కనీస వేతనం చెల్లించడంలో చేతులు రావట్లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేద్దెస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు రాములు, రాజయ్య, వరమ్మ, శ్యామల, రేణుకా, సునీత, లక్ష్మి కళ్యాణ్, మంజుల, కళ్లెం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు అన్నారు. మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆలేరు, రాజాపేట, మోటకొండూర్, గుండాల, యాదగిరిగుట్ట ఐదు మండలాలను కలిపి ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం జిల్లా కలెక్టర్‌ల ద్వారా సర్వే చేయించారని 04.06.2021న ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆలేరులోని అతిథి గృహంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు



చేస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ ఇంతవరకు ప్రభుత్వ ప్రకటన రాలేదని అన్నారు. వెంటనే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్పందించి ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ అతి త్వరలో విడుదల చేయించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు మొరిగాడి చంద్రయ్య, శ్రీశైలం, సత్యం, రవి, కృష్ణ, అడవయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బొందుగుల, కుర్రాంలో అమరులకు నివాళులు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బొందుగుల, కుర్రారం గ్రామాలలో సంఘం నారాయణరెడ్డి, పాశం రామ్‌రెడ్డి, గోపాలరెడ్డిల పోరాట త్యాగాలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం స్తూపాల వద్ద పూలమాలలు నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలలో గ్రామాలలో వారిని గుర్తు చేసుకొని వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకుడు కొల్లూరి రాజయ్య, మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, స్వామి, గొల్లూరి రాములు, కొత్త చంద్రకళ, దోరగాల సత్తయ్య, మూల పోశయ్య, గ్రామ రైతు సంఘం నాయకుడు పుంజాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూర్‌లో ఎమ్మెల్యే గాదరి కిశోర్ పర్యటన

**మోత్కూరు ప్రభాతవార్త:**



శనివారం మోత్కూర్‌లో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పర్యటించనున్నారని మోత్కూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఉదయం 10:00 స్థానిక హై స్కూల్ వెనుక గల అంబేద్కర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ పాల్గొననున్నారని, కావున మండల, మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## యాదాద్రి భువనగిరి




## పలు పార్టీల దిష్టిబొమ్మలు దహనం

**వలిగొండ, ప్రభాతవార్త :**



7 అగ్రకుల పార్టీల వైఖరికి నిరసనగా ధర్మసమాజ్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, టీజేఎస్, సీపీఐ, సీపీయం, వైఎస్సార్‌టీపీ పార్టీల దిష్టిబొమ్మలను స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉండగా 7 శాతం లేని అగ్రకులాల పార్టీలకు న్యాయకత్వం వహించడం ఏమిటని, ఇది పూర్తిగా సామాజిక న్యాయ సూత్రానికి భారత రాజ్యాంగ సమానత్వం భావన, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని అన్నారు. అందుకే ఈ 7 అగ్రకుల పార్టీల వైఖరిని ధర్మసమాజ్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. ఆయా పార్టీలలో ఆదివాసీ నాయకత్వాన్ని బీసీలకు కేటాయించాలని, ముఖ్యమంత్రి స్థానాన్ని దళితునికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాకేష్, శ్రీకాంత్, పరుశురాం, క్రిష్ణస్వామి, శివ, నరేష్, నవీన్, గణేష్, ఉప్పలయ్య, ఉపేందర్, తదితరులు పాలొగ్గన్నారు.

## ఉచిత గొర్రెల యూనిట్లను పంపిణీ చేసిన ఎంపీపీ

**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో 5 యూనిట్లు కొండాపూర్ గ్రామంలో 13 ఉచిత గొర్రెల యూనిట్లను శుక్రవారం ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, పశు వైద్యాధికారి డా.శ్రీనివాసరావు, పశువైద్యసిబ్బంది ఎన్.రాఘవేందర్, ఎం.డి.శంషొద్దీన్, పెండెం ప్రవీణ్‌కుమార్, గొర్రెల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రజకుల నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో రజకుల అభివృద్ధిని కోరుతూ కులపెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ రజక సంఘం అధ్యక్షులుగా గడసంతల మల్లేష్, ఉపాధ్యక్షులుగా కోమరాజు భారత్, ప్రధాన కార్యదర్శి గడసంతల ఆంజనేయులు, కోశాధికారి బొడ్డుపల్లి రాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాధసంతల మల్లేష్ మాట్లాడుతూ ... నాపై నమ్మక ముంచి అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన గ్రామ రజకులందరికి ధన్యవాదాలు తెలుపుతూ, నా సాయశక్తులా రజకులాభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ భీమా పథకాలపై కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

*నూతనకల్ 15 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని వెంకెపల్లి గ్రామంలో బిఆర్ఎస్‌కెవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ భీమా పథకాలపై శుక్రవారం కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌చర్ల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం నియోజకవర్గంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం కోసం నిరుపేద అయినటువంటి భవన నిర్మాణ కార్మికుల కోసం ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో లేబరేషన్ కార్డులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను ఎమ్మెల్యే సహకారంతో అతి త్వరలో అందజేస్తామని అన్నారు. గ్రామంలో నివసిస్తున్న డ్రైవర్ సోదరులు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆ డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలు పథకం



వర్తిస్తుందని అన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాయిల్‌గౌడ్, గ్రామ సర్పంచ్ సోమనర్సమ్మ, బుచ్చయ్య, విజయ్, గోపి, బాలయ్య, సోమేష్, శ్రీను, రాజు, సైదులు, వెంకన్న, రాజేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తి పంటలను పరిశీలించిన విద్యార్థులు

*మోటకొండూర్, (ప్రభాతవార్త) :*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని సికిందర్‌నగర్ గ్రామంలో రైతులు సాగు చేసిన ప్రతి పంటలను పరిశీలించారు. అనంతరం ప్రత్తి పంటలో గులాబీ రంగు, కాయ తులుచు పురుగు, ఉనికి నియంత్రణకు వాడే లింగాకర్షణ బుట్టలు వినియోగ పద్ధతిని పురుగుల మందుల పిచికారి సమయంలో వాడే సస్యరక్షణ కిట్టును ప్రత్యేక్షంగా ప్రదర్శన ద్వారా రైతులకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా శాస్త్రవేత్తలు డా.అనిల్‌కుమార్, మధు శేఖర్, మమత, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థినిలు చందన, జ్యోతి, మధువాణి, పూజిత, జెస్సికా, బేయర్, కంపెనీ మేనేజర్ లక్ష్మీనారాయణ, రైతులు, వెంకటేష్, సిద్దులు, జానకిరామ్, నర్సిరెడ్డి, అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా ముగిసిన పాఠశాల స్థాయి బాలుర మండల స్థాయి క్రీడోత్సవాలు

రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జిఎఫ్) రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి 67వ క్రీడోత్సవాలు బాలురకు నిర్వహించారు. రాజాపేట మండలం వివిధ పాఠశాలల నుంచి వచిన బాలురు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలలో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ క్రీడలలో ఖోఖోలో అండర్ 14 విభాగంలో జడ్పీహెచ్ఎస్ రాజాపేట ప్రథమ స్థానంలో నిలవగా, బొందుగుల ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే అండర్ 17 విభాగంలో జడ్పీహెచ్ఎస్ బొందుగుల విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలవగా రాజాపేట విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. కబడ్డీ విభాగంలో అండర్ 14లో జెడ్పీహెచ్ఎస్ రాజాపేట బాలురు ప్రథమ స్థాయిలో నిలువగా జడ్పీహెచ్ఎస్ చల్లూరు విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే అండర్ 17 విభాగంలో జడ్పీహెచ్ఎస్ రాజాపేట విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా జడ్పీహెచ్ఎస్ రఘునాథపూర్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వాలీబాల్ విభాగంలో అండర్ 14లో జడ్పీహెచ్ఎస్ బొందుగుల విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలువగా జడ్పీహెచ్ఎస్ పాముకుంట విద్యార్థులు ద్వితీయ స్థాయిలో నిలిచారు. అలాగే అండర్ 17 విభాగంలో జడ్పీహెచ్ఎస్ బొందుగుల విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలవగా రాజాపేట విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. క్రీడల అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి జడ్పీహెచ్ఎస్ రాజాపేట ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, పాఠశాల క్రీడా సమాఖ్య రాజాపేట మండల అధ్యక్షులు గవ్వల రాములు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రీడా బహుమతుల దాత గౌటె లక్ష్మణ్ కూతురు నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా వాలంటర్ భార్గవి మాట్లాడుతూ.. విరిగా వీరికి బహుమతులు ఎల్లవేళలా పాఠశాల క్రీడలకు ప్రోత్సహిస్తున్నటువంటి దాత, రాజాపేట మండల రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గౌటె లక్ష్మణ . పిడి రాములు మాట్లాడుతూ.. గురువారం, శుక్రవారం బాలికలకు, బాలురకు నిర్వహించిన క్రీడలలో నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను జట్ల వారిగా జిల్లా స్థాయికి సెలెక్ట్ చేయడం జరిగిందని, వీరు జిల్లా స్థాయిలో జరిగే క్రీడలలో మన రాజాపేట మండలం తరపున పాల్గొంటారని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ రాజాపేట ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సంపత్, గోపాల్, రామ్మోహన్, ా వసంతకుమారి, వరలక్ష్మి, మధు, కోటేశ్వరరావు, నరేష్ పాల్గొన్నారు.

## వార్షికోత్సవ సభలను జయప్రదం చేయాలి

*గుండాల, (ప్రభాతవార్త) :*

గుండాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75వ వారోత్సవ సభలను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు అనంతుల రామచంద్రయ్య, మద్దెపురం రాజులు పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాల గ్రంథాలయ ఆవరణలో సిపిఐ, సిపిఎం వామపక్షాల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16న గుండాల మండల వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వారోత్సవ సభల్లో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ చారిత్రక ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని, పోరాట యోధుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.



సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, వీరనారి చిట్యాల ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నతో పాటు ఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గుర్రం మోహన్‌రెడ్డి, బద్దుల శ్రీను, శివరాత్రిస్వామి పాల్గొన్నారు.

## వెల్మజాల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

*గుండాల, (ప్రభాతవార్త) :*

గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, ముద్ద చర్మ వ్యాధి టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 60 పశువులలో చూడి పరీక్షలు, 250 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగి బాలకృష్ణ, ఎంపీటీసీ సంగి అలివేలు వెంకటాద్రి, మదర్ డైరీ చైర్మన్ ఎలగందుల యాదగిరి, డైరెక్టర్లు పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష డాక్టర్ యాకూబ్, విఎ ప్రవీణ్, వంగూరి గోవింద్, కృష్ణ, శేఖర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాలలో వైద్య శిబిరం విజయవంతం

*రాజాపేట (ప్రభాతవార్త):*

రాజాపేట మండలం జాల గ్రామంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మెడిసిటీ బృందం వారు సుమారు 200 మందికి ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధముల నరసింహులు, కనకయ్య, చెవిటి ఆనందం, కొల్లూరు నరసింహులు, కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొని క్యాంపున విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేష్, డాక్టర్ దివ్య, డాక్టర్ దినేష్, డాక్టర్ శోభ, డాక్టర్ వర్ష, మార్కెటింగ్ బాబు గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త



## నందిగామ సిఐపై చర్య తీసుకోవాలి

*హుజూర్‌నగర్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)*



కృష్ణాజిల్లా నందిగామ రూరల్ సిఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామలో న్యాయవాదిగా పని చేస్తున్న కోట రాజు పట్ల నందిగామ రూరల్ సిఐ నడిరోడ్డుపై దురుసుగా ప్రవర్తించి అతని కాలర్ పట్టుకొని లాగి భౌతిక దాడికిపాల్పడిన సిఐ చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలి పారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ గౌరవప్రదమైన న్యాయవాది పట్ల దురుసుగా ప్రవరి ్ంచడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడికి పాల్పడటం దారుణమైన విషయమన్నారు. అతనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్‌లకు తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, చల్లా కృష్ణయ్య, చనగాని యాదగిరి, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, మీసాల అంజయ్య, పాలేటి శ్రీనివాసరావు, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, బుడిగె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అన్నెపు పద్మ

*మోత్కూరు (ప్రభాతవార్త):*



మోత్కూర్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అన్నెపు పద్మని నియమించారు. నియామక పత్రాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అందజేశారు. ఈ సందర్భంగా అన్నెపు పద్మ మాట్లాడుతూ.. నా నియమనికి సమకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మోత్కూర్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీకి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపు ఎల్లమ్మ, ఎలాకాని సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగారం వ్యవసాయ బావిలో వ్యక్తి మృతదేహం

*రాజాపేట (ప్రభాతవార్త):*

కనిపించకుండా పోయిన వ్యక్తి పరశురాం(36) బావిలో శవమై కనిపించిన సంఘటన రాజాపేట మండలం సింగారం గ్రామంలో నెలకొంది. శుక్రవారం ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాములపర్తి గ్రామానికి చెందిన సాదుల లావణ్య తన భర్త పిల్లలతో కలిసి రాఖీ పండుగ సందర్భంగా రాజాపేట మండలం సింగారం గ్రామానికి తన అన్నయ్య ఇంటికి వచ్చింది. రాఖీ పండుగ అయిపోయాక తన భర్త అనారోగ్యానికి గురికావడంతో పది రోజుల నుండి సింగారంలోనే ఉంటుంది ఆమె తన భర్త గ్రామంలో బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదని, ఎక్కడ కూడా అతను ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఈ ఫిర్యాదుపై రాజాపేట పోలీసులు విచారణ ప్రారంభించగా అదే సింగారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు ఒక వ్యవసాయ బావిలో వ్యక్తి మరణించినట్లు సమాచారం రాగా రాజాపేట పోలీసు వారు వెళ్లి శవంని బయటకి తీయగా అట్టి శవం మీసింగ్ అయిన తన భర్త సాధుల పరుశరామ్‌దే అని గుర్తించినట్లు తెలిపారు. శవంను శవపరీక్ష కొరకు ఆలేరు హాస్పిటల్‌కి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# తుంగతుర్తిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అందుకు కాంగ్రెస్ గెలుపులో కీలకపాత్రలో సోషల్ మీడియా పోషించాల్సిన అవసరం ఉందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కొండ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఆర్డిఆర్ నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రివ్యూ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పాలనకువ ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించే సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ నాయకత్వంలో పార్టీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా పని చేయబోతుందని అన్నారు. రేపు జరగబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కో ఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్, నాగారం మండల కో ఆర్డినేటర్ కొలిపాక



సాయి, మద్దిరాల మండల కో ఆర్డినేటర్ మహేష్, తుంగతుర్తి మండల కో ఆర్డినేటర్ హరీష్, జాజిరెడ్డిగూడెం మండల కో ఆర్డినేటర్ జయంత్, మోత్కూరు మండల కో ఆర్డినేటర్ రవి, నూతనకల్ మండల కో ఆర్డినేటర్ సైదులు, అడ్డగూడూరు మండల కోఆర్డినేటర్ నవీన్, శాలిగౌరారం మండల కో ఆర్డినేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**



సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్కుమార్ కృషితో అన్నారం గ్రామానికి చెందిన గుండగాని వీరయ్యకు రూ.28000, తుంగతుర్తి గ్రామానికి చెందిన ఈదుల ముత్తమ్మకు రూ.32000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల రైతు కో ఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మెన్ రమేష్, దేవాలయ చైర్మెన్ వెంకన్న, నాయకులు భిక్షం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ స్వచ్ఛత లీగ్ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో నిర్వహించే ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 నుండి అక్టోబర్ 2 వరకు పారిశుద్యంపై, తడి పొడి చెత్తను వేరు చేయటపై, హోం కంపోస్టు తయారీపై మండల కేంద్రంలోని విద్యా సంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నుండి వాలంటీర్స్గా రిజిస్టర్ అయిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 17న నిర్వహించే ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 ర్యాలీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల



వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బుచ్చిబాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**

కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకంలో భాగంగా కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ స్కీంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నట్లు కెనరా బ్యాంక్ మేనేజర్ భూక్య రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చదువుతున్న ఐదుగురు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆరు, ఏడు తరగతులకు రూ.2500 చొప్పున, 8,9,10 తరగతులకు రూ.5000 చొప్పున ఉపకార వేతనాలు డీడీల రూపంలో అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి విజ్ఞానాన్ని పొంది ఉన్నతమైన భావాలను కలిగి సమాజానికి మీరు తప్పనిసరిగా సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఉమర్, ఉపాధ్యాయులు విజయ, మంజుల, ఫజల్, భానుప్రియ, మంగు, రాజు, లింగయ్య, గౌస్, కిరణ్, మమత తదితరులు పాల్గొన్నారు.

## డిఎంసి ల్యాబ్ పరిశీలన

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టి.బి నిర్ధారణకు డిఎంసి ల్యాబ్ను నూతన యంత్రాన్ని డాక్టర్ మల్లెల వందన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టి.బి లక్షణాలు ఎవరికైన కనిపిస్తే స్థానిక ఆశా కార్యకర్తల ద్వారా పరీక్షలు చేయించుకొని నిర్ధారణ అయినట్లయితే ఉచిత మందులు వాడి పూర్తిగా నయం చేసుకోవచ్చని అన్నారు. ఎడతెరిపి లేకుండా దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, ఛాతిలో మంట, బరువు కోల్పోవడం, ఆయాసం లక్షణాలు కనిపిస్తే ఆశా కార్యకర్తలను, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభను జయప్రదం చేయండి

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**

భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు నేడు జరిగే సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం సుమారు మూడు వేల గ్రామాలలో గ్రామస్థ రాజులను ఏర్పాటు చేసి పది లక్షల భూమిని పంచి 4000 మంది అమరులయ్యారని అన్నారు. వారిని స్మరించడం కోసం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు తుంగతుర్తి డివిజన్లోని ఆరు మండల పార్టీ కార్యకర్తలందరు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్రెడ్డి, నాయకులు అంతయ్య, ఎల్లయ్య, విష్ణుమూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలైన దళితులకు దళిత బంధు ఇవ్వాలి

**నూతనకల్ 15 ప్రభాతవార్త**



నిరుపేదలైన దళితులకు దళిత బంధు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని దిర్సినపల్లి గ్రామంలో అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు పథకం ఇవ్వాలని గ్రామపంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో భూములు ఉన్నవారికి దళిత బంధు ఇస్తున్నారని నిరుపేదలైన గుంట భూమి లేని మాకు కూడా దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శంకర్, నరేష్, లింగరాజు, రామకృష్ణ, వెంకన్న, మధుసూదన్, ఉమేష్, ఉప్పలమ్మ, నాగమ్మ, వెంకటమ్మ, సుజాత, నాగమణి, దుర్గమ్మ, కావ్య, పుష్ప, పద్మ, ఎల్లమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**



ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఘనంగా తుంగతుర్తి ఎస్ ఐ ప్రవీణ్కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మట్టి గణపతిని పూజిద్దామని పర్యావరణాన్ని పరిరక్షిద్దామనే నినాదంతో వినాయకులను ప్రతిష్టించాలన్నారు. పోలీస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అవసరమైన సౌ కర్యాలు కల్పించాలన్నారు. ప్రతి మండప ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మండడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డా.గాదరబోయిన సురేష్, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్రెడ్డికి ఘన స్వాగతం

**ఆలేరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్రెడ్డి హైదరాబాద్ నుండి వరకాల వరకు చేపట్టిన బైక్ ర్యాలీ ఆలేరు పట్టణ కేంద్రం స్థానిక బాల సెంటర్ ఆవరణంలో ముందు బీజేపీ మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన ఆధ్వర్యంలో శుక్రవారం రోజున తిలకం దిద్ది మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బీజేపీ ప్రధాన కార్యదర్శి బందెల సుభాష్ కురుమ కొంగడితో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీ నివాసగౌడ్, సుధగాని హరి శంకర్గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు



బడుగు జహంగీర్, మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, పట్టణ కీర్తి ు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,15,సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చందంపేట కస్తూరిబాగాంధీ బాలిక పాఠశాలలో రూ.5లక్ష లతో నిర్మించిన వంటగదిని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు.గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నున్సవత్ పార్వతి చందునాయక్, జెడ్పిటిసి



నేనావత్ బుజ్జి , రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గోసుల కవిత అనంతగిరి, రమావత్ మోహన్ కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, గంగిడి కొండల్‌రెడ్డి, మాధవరం శంకర్‌రావు, జటావత్ రవి, పగిళ్ల మహేష్,అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# క్రీడాకారుడిని ప్రోత్సహించిన వడ్త్య దేవేందర్ నాయక్

**చందంపేట,15,సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చందంపేట మండలం గన్నెర్లపల్లి తండాకు చెందిన రమావత్ కోటేశ్వర్ ఈ నెల 6 తేదీనుండి 11వ తేదీవరకు నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో జరిగే అంతర్జాతీయ వీల్‌చైర్ క్రికెట్ ఆసియా కప్ క్రీడలో భారత్‌నుండి పాల్గొనే జట్టులో పాల్గొననున్నారు.కాగా కోటేశ్వర్ నిరుపేద కుటుంబానికి చెందినవాడుకావడంతో పోలేపల్లి ఉప సర్పంచ్ సభావత్ రమేష్ ఆధ్వర్యంలో వడ్త్య దేవేందర్‌ను కలువగా, స్పందించిన దేవేందర్ క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో రాణించాలని అన్నారు.యువకులతోనే శక్తివంతమైన దేశనిర్మాణం జరుగుతుందని అన్నారు. సరైన వసతులు లేకపోయినా ,అంగవైకల్యాన్ని లెక్క చేయకుండా కోటేశ్వర్ స్వశక్తితో రాణించి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచాడని కోటేశ్వర్‌ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు యువజన నాయకులు చింతకుంట్ల రాకేష్, సోమలింగం, ప్రేమ్, రాకేష్, తదితరులు ఉన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయాలి

**నిడమనూరు, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)**



ఈ నెల 17న హైద్రాబాద్ తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఇతర జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు విజయభేరి సభకు హాజరవుతున్నందున మండలంలోని గ్రామాల నుండి కా ంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్‌కుమార్‌గౌడ్, ముంగి శివమారయ్య, నర్సింగ్ నర్సింహ్మా, నర్సింగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వర్షకాల ఆయుర్వేద మెడికల్ క్యాంపు

**నాంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)**




తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరంలో ప్రజలందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు ఇందిర మాట్లాడుతూ మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జీర్ణకోశ వ్యాధులు, చర్మ రోగాలు, శ్వాస వ్యాధులు, అర్షస్సు, మూత్రపిండాల్లో రాళ్లకు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు ఆయుర్వే దంలో మంచి మందులు ఉన్నందున ప్రజలు వాటిని విని యోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా అందరికీ కరదీపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదెపాక వేలాద్రి, వంగూరి శివ, గాదెపాక యాదయ్య, గాదెపాక ప్రవీణ్, గాదెపాక సురేందర్, ఎడుల్ల మహేష్, చిన్నసైదులు, వెంకట్, తేజ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని రిలే నిరహార దీక్షలు

**నాంపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)**



నాంపల్లిని రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం మూడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని, లేని పక్షంలో చండూరు రెవిన్యూ డివిజన్‌లో కలపకుండా దేవరకొండ డివిజన్‌లోనే కొనసాగించాలన్నారు. అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్‌గా తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్య క్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక నర్సింహ, పానుగంటి మహేష్, నాంపల్లి సతీష్, పోలగోని శ్రీకాంత్, మారేపాక శివకుమార్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల మట్టి సేకరణ

**నడిగూడెం, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)**

నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో బిజెపి నాయకులు శుక్రవారం మట్టి సేకరించారు. ఈ సంద ర్భంగా మండల బిజెపి ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్ మాట్లాడుతూ నా భూమి – నా దేశం కార్యక్రమానికి మంచి స్పందన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు పరబ్రహ్మాచారి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బోనాలతో నిరసన ర్యాలీ

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)**

అంగన్వాడీ, ఆశావర్కర్లు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన అంగన్వాడీల అయిదవ రోజు సమ్మె సందర్భంగా పట్టణంలో బోనాల తో నిరసన ర్యాలీ తహాశీల్దార్ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్డులో ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయిదు రోజులుగా రాష్ట్రంలో సమ్మె చేస్తున్న చర్చలు జరపకుండా ఐసిడిఎస్ కమిషనర్, ప్రభుత్వం అంగన్వాడీలపై ఒత్తిడి తెస్తూ జిల్లాలో పిడిలను సిడిపిఓల నుంచి ఒత్తిడి చేపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంగన్వాడీ లపై ఒత్తిడి తెస్తూ జిల్లాలో పిడిలను



సిడిపిఓల నుంచి ఒత్తిడి చేపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చేయాలనుకోవడం తగదన్నారు. సెంటర్ల తాళాలు ఇవ్వాలని బలవంతం చేస్తూ తాళాలు పగలగొట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. బెదిరింపు లతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. గత 48ఏళ్లుగా ఐసిడిఎస్‌లో గౌరవ వేతనం పేరుతో వెట్టిచాకిరి చేపిస్తూ మహిళల శ్రమ దోపిడీ పాలకులు చేస్తున్నారని అన్నారు. భద్రతలేని బ్రతుకులు వాలీవాలని వేతనంతో ఇంకా ఎన్ని ఏళ్ల పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, ప్రాజెక్టునాయకులు విజయలక్ష్మీ, పద్మ, బూడిద జ్యోతి, రాధిక, కళ్యాణి, నిర్మల, సులోచన, అనిత, సువాలి, బజినిబయి, అరుంధతి, నారాయణమ్మ, కమలమ్మ, వెంకటమ్మ, మంగి, అంజలి, సుజాత, రజిత, జయంతి, అలివేలు, కవిత, ధనమ్మ, కీర్తి, బుజ్జి, ఉమా, అచ్చాలి, అంబాలి, బామిని తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ నంది అవార్డుకు ఎంపికైన ఆర్ఎంపి వైద్యుడు దాసోజు కృష్ణమాచారి

**గుర్రంపోడ్, సెప్టెంబర్ 15, (ప్రభాతవార్త) :**

నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన గుర్రంపోడ్ మండల శుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు, సామాజిక కార్యకర్త కాకతీయ నంది అవార్డుకు ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 17వ తేది ఆదివారం కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్లులో నిర్వహించనున్న కాకతీయ నంది అవార్డుల ప్రధానోత్సవంలో ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలియజేశారు. కరోనా సమయంలో ఆర్ఎంపి వైద్యుడిగా సామాజిక కార్యకర్తగా వివిధ సామాజిక సేవలను నిర్వహించినందుకు గాను దాసోజు కృష్ణమాచారికి తెలంగాణ సాహితీ వేదిక వారి తెలుగు తేజం విశిష్ట సేవా పురస్కారం లభించింది. తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి కాకతీయ నంది అవార్డును ప్రధానం చేస్తున్న కన్నతల్లి ఫౌండేషన్ సంస్థకు దాసోజు కృష్ణమాచారి ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.



# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



- కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి
- హుజూర్‌నగర్ నుండే పోటీ చేస్తా
- ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని ఎన్నికలు ఎపుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కామిశెట్టి రంగయ్యనగర్‌లో నూతనంగా నిర్మించిన ఇంటిలో గృహప్రవేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపిగా పని చేశానని, ఎక్కడ కూడా అవినీతి మచ్చ లేని నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందానన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గిరిజనులకు మూడు ఎకరాల భూపంపిణీ, ముస్లింమైనార్టీలకు 12శాతం రిజర్వేషన్, డబల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి వంట అనేక హామీలను నెరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 70 స్థానాలకుపైగా గెలిచి అధికారంలోకి వచ్చిందన్నారు. హుజూర్‌నగర్ నుంచే ఉత్తమ్ పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, సాముల శివారెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, భూక్య మంజునాయక్, కుక్కడపు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ్ సమక్షంలో చేరికలు ...హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదెర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఎంపి ఉత్తమ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## యాదాద్రీషుని సేవలో వీ.హెచ్.హనుమంతరావు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పీ.హెచ్.హనుమంతరావు దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన సిబ్బంది శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## విద్యార్థి తల పగలగొట్టిన ఉపాధ్యాయుడు



**తుంగతుర్తి 15 ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలోని విద్యార్థులను కన్న బిడ్డలంగా చూసుకోవాల్సిన ఉపాధ్యాయుడు ఆవేశంతో విచక్షణ కోల్పోయి పక్కనే ఉన్న కర్రతో విద్యార్థి తలపై బలంగా కొట్టడంతో విద్యార్థి తల పగిలి గాయమైన సంఘటన మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితుడు ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం మైనార్టీ గురుకుల పాఠశాలలో జానీ అనే హింది ఉపాధ్యాయుడు రాత్రి విధులు నిర్వర్తించాడు. ఈ క్రమంలో ఉదయం ఆరు గంటలకు విద్యార్థులందరిని కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం విద్యార్థులను నిద్ర నుండి మేల్కోవాల్సిందిగా కోరాడు. దీంతో ఆరో తరగతి చదువుతున్న సిరాజ్ అనే విద్యార్థి అస్వస్థతగా ఉండడంతో నిద్ర నుండి లేవక అలాగే పడుకుని ఉండడంతో ఆగ్రహించిన ఉపాధ్యాయుడు జానీ పక్కనే ఉన్న కర్రని తీసుకోని లేవల్సిందిగా విద్యార్థి తలపై కొట్టడంతో తల పగిలి రక్తం కారడంతో గాయపడ్డాడు. దీంతో అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించగా విద్యార్థి తల పగలడంతో రెండు కుట్లు వేసి ప్రథమ చికిత్స చేసి పంపారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ ఉమారెడ్డిని వివరణ కోరగా నిద్ర నుండి మేల్కోల్పి సమయంలో ఉపాధ్యాయుడు చిన్న విషయానికి ఆవేశంతో కర్రతో దాడి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకునే విధంగా సిఫారసు చేయనున్నట్లు తెలిపారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరకాల బైక్ ర్యాలీకి భువనగిరిలో ఘనస్వాగతం

- అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన రాష్ట్ర బిజేపీ అధ్యక్షులు
- హెల్మెంట్ ధరించి బైక్ నడిపిన కేంద్ర మంత్రి



**భువనగిరి, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోజన దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ.కిషన్‌రెడ్డి తలపెట్టిన ఛలో పరకాల బైక్ ర్యాలీకి భువనగిరిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. హైద్రాబాద్ నగర ఉస్మానియా క్యాంపస్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ హైద్రాబాద్ – వరంగల్ జాతీయ రహదారి మీదుగా పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకోగానే యాదాద్రి భువనగిరి జిల్లా బిజేపీ అధ్యక్షులు పీ.వీ.శ్యాంసుందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడికి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బిజేపీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హెల్మెట్ ధరించి బిజేపీ జెండా బైక్‌కు కట్టుకుని బుల్లెట్ వాహనంపై ర్యాలీలో పాల్గొంటూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు చేరుకున్నారు. అక్కడ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా వరంగల్‌వైపల్ ర్యాలీ బయలుదేరింది. అమరవీరుల స్థూపం వద్ద ప్రసంగిస్తారని లేదా మీడియాతో మాట్లాడుతారని పార్టీ శ్రేణులు, నాయకులు విలేకర్లు భావించారు. కానీ ఆయన ఎక్కడ మాట్లాడకుండా ర్యాలీలో బైక్ మీద వెళ్లిపోయారు. స్వాగతం పలికిన వారిలో బిజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాశం భాస్కర్, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్‌గుప్తా, మాయ దశరథ, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మహమూద్, జనగాం నరసింహాచారి, చిక్క కృష్ణ, నరసింహా, సంతోష్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం, నరేష్‌నాయక్, పట్నం కపిల్, రమేష్, లక్ష్మన్, ఉషా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీ

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నెమలితోక సోడమ్మ(72) వృద్ధురాలి మెడలో నుంచి గుర్తు తెలియని దొంగ బంగారు గొలుసును అపహరించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ శుక్రవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. సోడమ్మ తన సొంత గృహంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి ఆమె మెడలో ఉన్న సుమారు 2 తులాల బరువుగల బంగారు నాన్‌తాడును గుంజుకొని పారిపోయినట్లు తెలిపారు. ఆ సమయంలో ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు లేచి వచ్చి వెతికినా గానీ ఎటువంటి ఆచూకి లభించలేదు, సోడమ్మ మనువడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డ్రైన్ నిర్మాణం పని త్వరగా పూర్తి చేయాలి



- మున్సిపల్ కమీషనర్ కెవి.రమణాచారి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణచారి సంబంధిత కాంట్రాక్టర్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం సిపిం ఆఫీసర్లుగా జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. మిర్యాలగూడెం రోడ్డులో జరుగుతున్న రోడ్డు మీడియన్ పనులను పరిశీలించారు. రోడ్డులో మీడియా పని లేదని త్వరగా పూర్తి చేసి చెట్లు మీడియ లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హరిత శుక్రవారం కార్య క్రమంలో భాగంగా వార్డునెం.5 మహిళ ప్రాంగణం రోడ్డులో గల మున్సిపల్ నర్సరీలో చెట్లను నాటి వాటికి నీరు పట్టారు. అనంతరం ప్రతి శుక్రవారం అందరు తమ ఇంటి పర్సనల్‌లో ఉన్న చెట్లను సురక్షితంగా చూసు కోవాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మున్సి పల్ కమీషనర్‌తోపాటు మున్సిపల్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఏసిబి నాగిరెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్ష

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లాలో శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. పేపర్ – 1 పరీక్షకు 7397 మంది హాజరు కావాల్సి ఉండగా 6063 మంది హాజరు కాగా 1334 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. 81 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. మద్యాహ్నం 2:30 గంటల నుండి 5 గంటల వరకు జరిగిన పేపర్ – 2 పరీక్షకు 6664 మంది హాజరు కావాల్సి ఉండగా 6175 మంది హాజరు కాగా 489 మంది గైర్హాజరైనట్లు 92 శాతం హాజరు నమోదైనట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలను జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా పరిశీలకులు నర్సింహా, డిఈవో అశోక్ తనిఖీ చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

## భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు శిక్ష

**1000రూపాయల జరిమానా–ఏడిజె కోర్టు జడ్జి తీర్పు వెల్లడి**



**భువనగిరి ప్రభాతవార్త :** కట్టుకున్న భార్యను కర్కశంగా చంపాడని నేరం రుజువైన నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎడిజే కోర్టు జడ్జి హంతకునికి జీవిత ఖైదీ జైలు శిక్ష రూ.1000 జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ వాడకు చెందిన ముదిరాజ్, రాపాక నాగరాజు రోజువారీ కూలీ పని చేస్తూ జీవించేవాడు తన భార్యను 2019లో హత్య చేశాడు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా మూడేళ్ల అనంతరం కోర్టు ముద్దాయికి పై విధంగా తీర్పునిచ్చింది. డిసిపి రాజేష్ చంద్ర ఈ సంధర్భంగా అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డిని, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస లను అభిసందించారు.